VISALAANDHRA. VIJAYAWADA. PRICE :No. 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. A 203

విశాలాంధ్ర

సంపుటి 11] విజయవాడ • 25 మార్చి 1961 శనివారం • [సంచిక 8

పర్గో-లాక్సు
PURGO LAX
శివనసుఖవిరోచన మాత్రలు
DAWN & CO.(Private)Ltd.,Bombay.3


ఆలోకా ఆమ్లా బ్రిలియం హైన్
వల్లని కుదుళ్ళు
వల్లని గుణమునకు
మరలు గొల్పు
పరిమళమునకు
ప్రసిద్ధి చెందినది
GP
విజయాకెమికల్స్,...మద్రాస్-7.

లావోస్ విద్రోహప్రభుత్వాంతరపున జోక్యానికి అమెరికా యత్నం

కమ్యూనిస్టు దాడుల్ని అంతంచేయాలన్న సాకుతో అధ్యక్షుడు కెన్నెడీ బెదరింపు

సోమవారంనాడు అంతిమ నిర్ణయంచేస్తారట

వాషింగ్టన్, మార్చి 28

"ఖయటి సహాయంతో లావోస్‌లో జరుగుతున్న కమ్యూనిస్టు దాడులు" అంతంకావాలని అధ్యక్షుడు కెన్నెడీ నేడు తన పత్రికాగోష్ఠిలో హెచ్చరించారు. లేకపోతే "లావోస్ తటస్థత"కు అనుకూలంగా ఉన్న అమెరికా, ఆగ్నేయాసియా సైనిక కూటమి దేశాలు లావోస్‌లో జోక్యం కల్పించుకొంటాయని బెదిరించారు.

తటస్థ, స్వతంత్ర లావోస్‌కు అమెరికా తన గట్టి శుద్ధతును ఇస్తుందని, ఆ కారణంగానే లావోస్ దొంగ విద్రోహ ప్రభుత్వానికి అమెరికా సహాయం ఇస్తున్నదని కెన్నెడీ అన్నారు.

బ్రిటిషు ప్రతిపాదనకు సమర్థన

లావోస్ భవిష్యత్తు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనేందుకు తక్షణం సంప్రతింపులజరపాలని బ్రిటను జేసిన ప్రతిపాదనను అమెరికా గట్టిగా బలపరుస్తున్నదని అయన అన్నారు.

అయన ఇంకా ఇలా అన్నారు:

లావోస్ స్వాతంత్ర్యాన్ని కోల్పోతే మొత్తం ఆగ్నేయాసియా భద్రతకు ముప్పు ఏర్పడుతుంది. లావోస్‌లో యుద్ధం కాక శాంతిని అమెరికా కోరుతున్నది. లావోస్‌లో నిజమైన తటస్థ ప్రభుత్వం ఉండాలని అమెరికా అభిలషిస్తుంది. ఆది ప్రచ్ఛన్నయుద్ధంలో పావు కారాదు. కమ్యూనిస్టుగాని, మోసానికి గాని, ఇంకే ఇతర పరిష్కారానికిగాని అమెరికా అంగీకరించదు.

బ్రిటను ప్రతిపాదనతో రష్యా సమూ ధానం స్వభావం ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పడం సాధ్యంకాదు. యుద్ధ విరమణపై సంప్రతింపులు ప్రారంభించడానికి రష్యా సుముఖంగా ఉంటుందని ఆశిస్తున్నాను.

ఖతివాదపక్షుల విజృంభణకు గంగవెర్రులు

లావోస్‌లో సైనిక పరిస్థితి ప్రమాదకరంగా వుంది. లంవాంగ్ ప్రభాంగ్‌కు ప్రమాదం దాపురించింది. రాజధాని విచుంయానే అభిముఖంగా కమ్యూనిస్టు సేనలపురోగమిస్తున్నాయి. పరిస్థితి విషమంగా మారినందుకు అమెరికా ఆందోళన వెలుబుచ్చుతున్నదని కెన్నెడీ అన్నారు.

లావోస్ సైనిక కార్యకలాపాల్లో ఉత్తర వియత్నాం సేనలు పాల్గొంటు న్నాయని అయన ఆరోపించారు.

లావోస్ సంక్షోభం అంతంచేయడానికి మూడు దశలతో కూడిన పథకాన్ని అమెరికా అంగీకారంతో బ్రిటన్ సోవియట్ యూనియన్‌కు నేడు సూచించింది.

మూడింటిలో కూడా ఒక దశను ఆచరణలో పెట్టిన తరువాత మరొక దానిని ఆచరణలోకి పెట్టాలని బ్రిటన్ సూచించింది.

యుద్ధ విరమణ చేయమని లావోస్‌లోని వివిధ పక్షాలకు విజ్ఞప్తి చేయడంలో సోవియట్ యూనియన్ కూడ పిన్నపడాలనీ, లావోస్‌పై 1954 సంవత్సరపు అంతర్జాతీయ కమిషన్‌ను తిరిగి పనిచేయించాలని, లావోస్ సమస్యపై అంతర్జాతీయ మహాసభ ఏర్పాటు చేయాలనేవి బ్రిటన్ సూచించిన మూడు దశల్లోని అంశాలు.

ఈ ప్రతిపాదనలను పత్రికా విలేకరుల సభలో బ్రిటిషు విదేశాంగశాఖ ముఖ్య ప్రతినిధి జాన్ రస్సెల్ వివరించారు.

సోవియట్ యూనియన్‌లో బ్రిటిష్ రాయబారి ఫ్రాంక్ రాబర్ట్స్‌ను పైకి ప్రతిపాదనలలో కూడిన మెలొ రాంజాన్ని సోవియట్ విదేశాంగశాఖ ఉపమంత్రికి నేటి ఉదయం అంద జేశారు.

లావోస్ సంక్షోభాన్ని అంతం చేయాలని బ్రిటన్ చాల తీవ్రంగా ఆలోచిస్తున్నదని రస్సెల్ అన్నారు. బ్రిటన్ సూచనలు సోవియట్ యూనియన్ అంగీకరిస్తుందన్న ఆశాభావాన్ని

రస్సెల్ వెలిబుచ్చారు.

అంతర్జాతీయ పర్యవేక్షక కమిషన్ సమావేశం జరపడానికి ముందు సోవియట్ యూనియన్ యుద్ధవిరమణకై విజ్ఞప్తి చేయాలని బ్రిటన్ మరొక పెట్టిందని రస్సెల్ అన్నారు.

అంతర్జాతీయ సమావేశం జరపడానికిముందు యుద్ధవిరమణ ఒకమరతిని ఆయన అన్నారు. లావోస్‌పై జరిగే అంతర్జాతీయ సమావేశాన్ని విస్తృతం చేసి లావోస్ పొరుగున ఉన్న తటస్థ రాజ్యాలను చేర్చుకోవాలని ఆయన అన్నారు. 14 రాజ్యాలతో ఈ సమావేశం జరగాలని కాంబోడియా దేశాధిపతి సిహనోక్ ప్రతిపాదించారు.

మాస్కోకు పంపించిన ప్రతిపాదనలను బ్రిటన్ అమెరికా ప్రభుత్వంతో సన్నిహితంగా చర్చించినది ఆయన అన్నారు. కామన్వెల్తు దేశాలకుకూడా వీటిని ఎరుకపరచామని అన్నారు.

యుద్ధ విరమణ ప్రతిపాదన లావోస్‌లో ఇరుపక్షాలకు అందుతున్న ఆయుధాల సరఫరాను నిషేధిస్తుందా అన్న ప్రశ్నకు రస్సెల్ జవాబు ఇవ్వడానికి నిరాకరించారు.

"శ్రీశైలం ప్రాజెక్టు పని సాగితీరుతుంది

కాననసభలో మంత్రి శ్రీ అల్లూరి హామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 24

శ్రీశైలం - నాగార్జున సాగర్ జలవిద్యుత్ ప్రాజెక్టుకు రూ 17 లక్షలు కేటాయించడం, అందుకోసం మూడవ ప్రణాళికలో రూ. 8 కోట్లు కేటాయించడం, యీ ఖర్చులకు కేంద్రం ఆమోదించడాన్నిబట్టిచూస్తే ఎవరూ శ్రీశైలం ప్రాజెక్టును గురించి భయపడనవసరం లేదని తేలుతున్నదని నేడు కాననసభలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు చెప్పారు.

కాననసభలో విద్యుత్ పద్దుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి ప్రసంగించారు.

శ్రీ అల్లూరి ఇంకా ఇలా అన్నారు:

"కేంద్రప్రభుత్వం నుండి ఇందుకు ఇంకా సాంకేతిక అనుమతి రానిమాట నిజమే. కాని అది కృష్ణమరికిత్యా వచ్చేదే. యుహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాలేమీ తెలుపదనే భావిస్తాను. ఒక వేళ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆటంకం కలిగించినా ఆంధ్ర ప్రజల కోర్కా అమలుజరపడానికి కేంద్రం చూసుకుంటుందని నమ్ముతున్నాను.

"శ్రీశైలం ప్రాజెక్టు చాలాలాభదాయకమైంది. ఈ ప్రాజెక్టు ప్రథమ దశలో ఒక లక్ష కి. వా. విద్యుత్తు, నాగార్జున డాంవద్ద ఉత్పత్తిఅవుతుంది; మరొక మూడులక్షల కి. వా. శ్రీశైలం వద్ద ఉత్పత్తి అవుతుంది. రెండవదశలో నాగార్జునసాగర్ డాంవద్ద ఇంకొక కి.వా. లక్ష శ్రీశైలంవద్ద ఇంకో లక్షల కి వా. ఉత్పత్తి అవుతుంది. మామూలుగా రు. 15 వందలనుండి రు. రెండువేలకు ఒక కిలోవాటు ఉత్పత్తి ఖర్చు అవుతుంటే ఈ శ్రీశైలం - నాగార్జునసాగర్ జలవిద్యుత్ కేంద్రం ఉత్పత్తి చేసే దాని ఖర్చు ఒక్కొక్క కిలోవాటు రూ. 800/- గిట్టుబాటుతుంది.

"మహరాష్ట్రంలో విద్యుత్ అవసరాలకుచేసిన కేటాయింపులుఅసుకుమే. కాని మన మూడవ ప్రణాళికలో 806 కోట్ల రూపాయలకే కోత పెట్టిన దృష్ట్యా మరింత కేటాయింపుచేయడం అసంభవమయింది ముఖ్యమంత్రితోనూ ప్రణాళిక మంత్రితోనూ చర్చించాను. ఇతర పథకాలకంటే ఎక్కువ కేటాయించిన మొత్తాలలో ఏమయినా పొదుపు జరిగితే ఆ ధనాన్ని విద్యుదుత్పత్తికే ఖర్చు చేయగలమని సభ్యులకు హామీ ఇస్తున్నాను.

మూడవ ప్రణాళిక మొత్తాన్ని రు. 1200 కోట్లకు పెంచాలని చూస్తున్నట్లు తెలుస్తున్నది. అది జరిగితే విద్యుత్తుకు మరికొంత ధనం లభించవచ్చు.

సెన్సు తగ్గింపు జరగదు

"వ్యవసాయ పనుల కోసం విద్యుత్తును గ్రామాలకు సప్లయిచేస్తే పది శాతం తిరిగి పొందగలగాలనే సూత్రాన్ని మార్చలేము. ఈ సెన్సు తగ్గించడం సాధ్యంకాదు.

"ఖమ్మం ఎడారి నల్లగొండ జిల్లాలో పదిలక్షల రూపాయలతో 18 విద్యుత్ పథకాలను ఆమోదించాము. ఇవిగాక ఇంకా 80 లక్షల రూ. ఖర్చుతో మరో 14 పథకాలను ఆమోదించాలని చూస్తున్నాం.

"ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వం విద్యుత్ సప్లయిచేసే తెలంగాణా పట్లనే విధిస్తున్నాం. మిగతాచోట్ల ఆంధ్ర రేట్లను విధిస్తున్నాం.

"విద్యుత్కేంద్రాల నిర్మాణం పాటిపై అజమాయిషీ, రెండు రాష్ట్రాలకు విద్యుత్ బోర్డులకే వుండాలని, ఆ బోర్డు చేసిన తీర్మానం ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

"ఎలక్ట్రిసిటీ సూపర్‌వైజర్లలో మొదటి రెండవ గ్రేడ్లవారి వేతనాల విషయం చేసిమిటీ పరిశీలించలేదు. ఇంగ్లాండ్ ప్రతిపాదనలు పంపమని చీఫ్ ఇంజనీరును కోరాం. ఇవి ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో వున్నది."

ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవి రాజధానిలో తిరిగివదంతులు

హైదరాబాద్, మార్చి 24

ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియామకం ఆర్డరుపై ద్రోహ ప్రభుత్వం క్రిందటి గవర్నరు చేసిన సంతకం రాజధానిలో ఇంకా వదంతులు వ్యాపించుతూనే వున్నాయి.

ప్రస్తుత రిజిస్ట్రార్ అయిన శ్రీ కె. వి. సోమేశ్వరులుకు అనుకూలంగా గవర్నరు ఉత్తర్వులపై సంతకం చేశారని అంటున్నారు. కాని ఈ సమస్యపై తుది నిర్ణయాలు తెలుసుకొని చెప్పుకొంటున్నట్లు గవర్నర్ ఇంతవరకూ ఎవరికీ అనుకూలంగా పంతకాలు చేయలేదనీ, ముగ్గురు సభ్యులు కమిటీ పంపిన జాబితాను తిరిగి పరిశీలించవలసిందిగా కోరుతూ తిరిగి వారికే పంపించివేశారని అంటున్నారు.

ఇప్పుడు రంగంలో వున్న ముగ్గురు వ్యక్తులకు పాలకవర్గంలోని ఏకో ఒక గ్రూపు పట్టుదల వున్నందున గవర్నర్ తొందరపడి తాను నిర్ణయించ దలచలేదని తెలుస్తోంది.

కొత్తగా వచ్చే జాబితాలో శ్రీ యస్. గోపాల్ పేరు వుండగలదని చెపుతున్నారు.

(వి. వి.)

ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవి రాజధానిలో తిరిగివదంతులు

హైదరాబాద్, మార్చి 24

ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియామకం ఆర్డరుపై ద్రోహ ప్రభుత్వం క్రిందటి గవర్నరు చేసిన సంతకం రాజధానిలో ఇంకా వదంతులు వ్యాపించుతూనే వున్నాయి.

ప్రస్తుత రిజిస్ట్రార్ అయిన శ్రీ కె. వి. సోమేశ్వరులుకు అనుకూలంగా గవర్నరు ఉత్తర్వులపై సంతకం చేశారని అంటున్నారు. కాని ఈ సమస్యపై తుది నిర్ణయాలు తెలుసుకొని చెప్పుకొంటున్నట్లు గవర్నర్ ఇంతవరకూ ఎవరికీ అనుకూలంగా పంతకాలు చేయలేదనీ, ముగ్గురు సభ్యులు కమిటీ పంపిన జాబితాను తిరిగి పరిశీలించవలసిందిగా కోరుతూ తిరిగి వారికే పంపించివేశారని అంటున్నారు.

ఇప్పుడు రంగంలో వున్న ముగ్గురు వ్యక్తులకు పాలకవర్గంలోని ఏకో ఒక గ్రూపు పట్టుదల వున్నందున గవర్నర్ తొందరపడి తాను నిర్ణయించ దలచలేదని తెలుస్తోంది.

కొత్తగావచ్చే జాబితాలో శ్రీ యస్. గోపాల్ పేరు వుండగలదని చెపుతున్నారు.

(వి. వి.)

'షాంబే ప్రకటన బాధ్యతారహితం'

లోక్‌సభలో నెహ్రూ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 24

కాంగోవెళ్ళిన భారతీయసైనికులను బెదరించుతూకాటంగా అధ్యక్షుడు షాంబే చేసిన ప్రకటనను బాధ్యతారహితమైన వ్యక్తి చేసిన అత్యంత బాధ్యతారహితమైన ప్రకటనగా ప్రధానినెహ్రూ నేడు లోకసభలో పేర్కొన్నారు

భారతీయ సైన్యాలు కాటంగాలో ప్రవేశించితే అది యుద్ధానికే దారి తీస్తుందని షాంబే జేసిన ప్రకటనను ప్రభుత్వం చూసిందా, చూస్తే దానిపై భారతప్రభుత్వం అభిప్రాయం ఏమిటని శ్రీమతి సైమూనా సుల్తాన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ పైవిధంగా చెప్పారు.

శ్రీ యస్. యస్. బెనర్జీ : షాంబే ప్రకటనను ప్రధానమంత్రి "బాధ్యతారహిత" ప్రకటనగా పేర్కొన్నారు. అయితే ఈ ప్రకటన విషయకార్యదర్శి దృష్టికి తీసుకొని రాబడిందా?

శ్రీ నెహ్రూ : విశాఖలోని భారత రాయబారితో ఎప్పటికప్పుడు మన ప్రభుత్వంసంబంధాలను వుంచుకొంటున్నది. ఏదైనా జరిగితే అక్కడ మన రాయబారి దానిని విదేశ కార్యదర్శి దృష్టికి తీసుకొని వస్తారు.

ఆ తరువాత శ్రీ నెహ్రూ కాంగో పరిస్థితిపై అనేక ప్రశ్నలకు జవాబు చెప్తూ కాంగో ప్రధాని లుముంబా భూమిని గురించి దర్యాప్తు జరపడానికి కొంతమంది న్యాయమూర్తులను నామినేట్ చేయదలచినందిగా విదేశ కార్యదర్శి హేగ్‌కోర్టును కోరారని తెలిపారు.

కాంగోకు పంపించబడిన భారత సైన్యాలకు వ్యతిరేకంగా కొన్ని పత్రికల ప్రతినిధులు, రాయబార కార్యాలయాల ఉద్యోగులు ప్రచారం సాగిస్తున్నమాట నిజమేనా అని శ్రీ ఆచార్ అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ యిలా జవాబిచ్చారు:

రాయబార కార్యాలయాల్లోని కొంతమంది ప్రతినిధులు విరోధపూర్వక వ్యతిరేకంగాను, అక్కడకు పంపించబడిన భారతీయ సైనికులకు వ్యతిరేకంగాను ప్రచారాన్ని సాగించడం దురదృష్టకరమైన విషయం.

శ్రీ బ్రిజేశ్వర్ ప్రసాద్ : స్టాన్లీవిల్లే ప్రభుత్వం కాంగోలోని యితర ప్రాంతాలపై దాడిచేసే దానిని కొక్కిపెట్టడానికి భారతీయ సైనిక దళాలను వినియోగిస్తారా ?

శ్రీ నెహ్రూ : రెండు మూడు వందలమంది మూడు బారాలక్షల క్రితం మరో ప్రాంతంలో ప్రవేశించారు. అంతకు మించి స్టాన్లీవిల్లే ప్రభుత్వ సైనికులు కాంగోలోని మరే ప్రాంతంపైనా దాడిచేయలేదు. వారు ట్రక్కులలో కూచ్చి మరల కెనక్కి వెళ్లిపోయారు. ఎవరితోనూ వారు ఘర్షణ పడలేదు. ఏది ఏమైనప్పటికి స్టాన్లీవిల్లేకి ఏ మాత్రం దగ్గరలో లేని భారతీయ సైనికులతో వారికెలాంటి సంబంధమూ వుండదు. కాంగోలోని ఏ ప్రజా ఉద్యమానికీ వ్యతిరేకంగా భారతీయ సైనికులను ఉపయోగించరాదని మేము కొక్కి చెప్పివున్నాం.

శ్రీ త్యాగి, యమ్. వి. కామత్ గార్లు అడిగిన మరికొన్ని ప్రశ్నలకు ప్రధానమంత్రి ఇలా సమాధానం చెప్పారు:

భారతీయ సైనికులంతా తమ సాయకత్వానికే ఒకయూనిట్‌లో వుండాలని కృష్ణ చేయబడింది. వారిని వేరు చేయగా ఆక్కడక్కడే వుంచరాదని మేము చెప్పివున్నాం.

శ్రీ వారాయణదాస్, కాంగోకు భారతీయ సైన్యాలను పంపించడంపట్ల ప్రజల అభిప్రాయం ఎలా వుంది ?

శ్రీ నెహ్రూ : చాలామంది సంతోషించుతున్నారని నేననుకొంటున్నాను. కొంతమంది విచుర్చించుతున్నారు. నేను సరిగ్గా ఏమీ చెప్పలేను. ఎందుకల్లగంటే కాంగో లాని నేటి పరిస్థితి సంక్షోభ భరితం.

న్యూఢిల్లీ, మార్చి 28

తృతీయ ప్రణాళికలో ఉక్కు పరిశ్రమను విస్తరింప జేయాల్సిన అవసరాలను అదుకు నేందు నై ఇవ్వాలి ఉత్పత్తిఅయ్యే ఉక్కు సరుకు గట్టిపడేట్లు చేయడానికి హైగ్రేడ్ కుస్సు పు గాయి అవసరమనీ, ఈ గాయి అవసరపు నిల్వలను కనుగొనడం ప్రభుత్వ తక్షణ లక్ష్యంగావుందని శ్రీంద్ర ఉక్కు కాఖామంత్రి నేడు లోక్‌సభలో చెప్పారు.

లావోస్ సంక్షోభం

బ్రిటన్ మూడు సూత్రాల పథకం

లండన్, మార్చి 28

లావోస్ సంక్షోభం అంతంచేయడానికి మూడు దశలతో కూడిన పథకాన్ని అమెరికా అంగీకారంతో బ్రిటన్ సోవియట్ యూనియన్‌కు నేడు సూచించింది.

మూడింటిలో కూడా ఒక దశను ఆచరణలో పెట్టిన తరువాత మరొక దానిని ఆచరణలోకి పెట్టాలని బ్రిటన్ సూచించింది.

యుద్ధ విరమణ చేయమని లావోస్‌లోని వివిధ పక్షాలకు విజ్ఞప్తి చేయడంలో సోవియట్ యూనియన్ కూడ పిన్నపడాలనీ, లావోస్‌పై 1954 సంవత్సరపు అంతర్జాతీయ కమిషన్‌ను తిరిగి

భగత్‌సింగ్, సుఖదేవ్ రాజగురులకు లక్ష మంది శ్రద్ధాంజలి

ఫిరోజ్ పూర్, మార్చి 28

నేడుభారత-పాకిస్తాన్ సరిహద్దుల్లో సట్లెజ్ నది ఒడ్డున విప్లవ వీరులు సముద్ధిస్థలికి చేయకున్న లక్ష పైచిలుకు పంజాబీ ప్రజలు తమ ప్రియతమ్యాయకులు అమరవీరులు విప్లవకిశోరాలు భగత్‌సింగ్, రాజగురు, సుఖ దేవ్‌లకు భక్తితో శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ స్థలంలోనే సరిగ్గా నేటికి 30 సంవత్సరాలనాడు పై దేశభక్తులు ఉరితీయబడిన తరువాత సమాధిచేయబడ్డారు. ఈ ప్రాంతం పంజాబ్ - పశ్చిమ పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దు మూర్ఖత్వంవల్లనే భారత భూభాగంలోకి రచ్చింది. దేశవిభజ జానంతరం మృత వీరుల స్మారకసభలు జరగడం నేడొక్కడ ఇదేమొదటిసారి. నేటి స్మారకసభలను కాంగ్రెస్-జనసంఘంవారు బేర్పడుకూ ఏర్పరిచారు. నేటి తెల్లవారుఝామునుండి మహిళలూ బాల బాలికలతో సభా వేలాదిప్రజలు సట్లెజ్ నదితీరానికి తీర్థయాత్రగా చేరుతూ వ్రారంభించారు. అనేకమంది కాలినడకనే వచ్చారు. చురి కొంతకుంచి సైకిళ్ళ మీద వచ్చారు. ఇంకా అనేకులుగి ప్రజలు బాజా భజంత్రీలతో రాసాగారు. "మహీద్ భగత్‌సింగ్ జిందాబాద్!" అంటూ దిక్కుల్లదిక్కుల్లేలా నినాదాలిచ్చారు. నేడు ఫిరోజ్ పూర్‌నుండి హుస్సేనీవాలా హెడ్‌వర్క్స్ ప్రాంతం వరకూ ప్రత్యేక రైళ్ళు, బస్సులూ నడుపబడ్డాయి.

(మరికొన్ని వార్తలు 2 వ పేజీలో)

జాతీయ రహదార్లపై వద్దగల భూములపై అభివృద్ధి పన్ను

కాననసభ చే తీర్మానం

హైదరాబాద్, మార్చి 28

జాతీయ రహదార్లుగా వుండే రోడ్డ ప్రక్కల ఆక్రమణలు జరుగకుండా నిరోధించడానికీ, ఆ రహదార్ల పరిసరాలలో భూముల్లపై అభివృద్ధి పన్ను విధించడానికీ దేశమంతటా ఒకే రకమైన కానూనును వుండడం అవసరమని భావించే తీర్మానాన్ని నేడు కాననసభలో ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని ఆయన ఆమోదించారు. ఇది అనాకారతీర్మానం.

ఆగ్నేయాసియా కూటమి సైనికులు 4 వేలమంది సిద్ధంగా ఉన్నట్లు వార్త

వాషింగ్టన్, మార్చి 28

అవసరమని భావిస్తే అమెరికా, ఆగ్నేయాసియా సైనిక కూటమి దేశాలు సుశిక్షితులైన 4 వేలమంది సైనికులను ఏక్షణమైనా లావోస్‌లో దించగలవనిసైనికనిపుణులు నేడిక్కడ అన్నారు

ఈ అంచనాలో మలయా లో కరం ఏర్పరచుకొన్న 2500 మంది ఉన్న బ్రిటిషు, ఆస్ట్రేలియన్, న్యూజిలాండ్ కామన్వెల్తు దళంకూడా చేరి ఉంది.

మిగతా 1500 మంది అమెరికా నౌకా దళం సైనికులు. వీరు సముద్రంపైకి దిగి పెట్టు తని ఉండే అమెరికా అణ్వస్త్ర నౌకాదళానికి చెందినవారు. వారిదగ్గర హెలికాప్టర్లు ఉన్నాయి. అలాగే కామన్వెల్తు దళానికి లావోస్‌లోని చిన్న విమానాశ్రయాలలో దిగడానికి వీలైన విమానాలు ఉన్నాయి.

అమెరికా సైనికసన్నాహాలు

లావోస్‌లో పరిస్థితి క్షీణిస్తే ఎదుర్కొనే నిమిత్తం తొమ్మిది ఆసియాలో తన సైనిక బలగాలను అమెరికా పెంచుతున్నదని నేడు ఇక్కడ వార్తలు పొక్కాయి. కానిఅధికారులు వీటిని ధృవీకరించడంలేదు. కానిఅధికారులు వీటిని రహస్యంగా ఉంచుతున్నారు

హాంకాంగ్ నుండి ఒక చిన్న నావాహక నౌక, మరికొన్ని డిస్ట్రాయర్లు (యుద్ధ నౌకలు) నేడు పయనమయ్యాయి. ఆ ప్రాంతంలో ఉన్న అమెరికా నౌకా దళ సైనికులు సర్వ

మార్చి 8 వతేదీ సోవియట్ అంతరిక్ష నౌకలో ప్రయాణంచేసి సురక్షితంగా భూమికి దిగివచ్చిన చెర్నుష్కా.

కాలుమూటాలు సిద్ధంచేసుకోండి అమెరికా రక్షణశాఖ తరలిస్తున్నట్లు ఒక వార్త వెలువడింది.

లావోస్‌ను విడిచి వెళ్లడానికి ఒక నౌకాటీకర్గం కబలిస్తుంటే అమెరికా చూస్తూ మిన్నకుండదని అమెరికా ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్ ప్రకటించిన సందర్భంలోనే ఈ సైనిక సన్నాహాల వార్తలు వెల్వడ్డాయి.

అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్, అమెరికా గూఢచార శాఖ అధిపతి అల్లెన్ డల్లస్‌లతో సంప్ర

(మిగతా 2 వ పేజీలో)

కాంగోలో భారతీయ సైన్యాల విధులు

ఐరాసకు ఏది అవసరమైతే అది చేస్తాయని లోక్‌సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 24

కాంగోలోని భారతీయ సైనికులు తమ విధి నిర్వహణకన్న లోబడి ఐరాసకు ఏమికావలసిపస్తే వాటిని చేస్తారని, అవసరమైతే కాటంగాకు కూడా వెడతారని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో చెప్పారు.

షాంబే బెదరింపులకు భయపడి అవసరమైతే అక్కడి వెళ్ళడం మానరని కూడా ఆయనన్నారు

నెహ్రూ చేసిన ఈ ప్రకటనకు సభలో హర్షధ్వానాలు చేశాయి.

ఇటీవల జరిగిన కామన్వెల్తు ప్రధానుల సమావేశంపై ప్రధాని నెహ్రూ నేడొక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఆయన నింకా యిలా అన్నారు:

విశాఖ కార్యక్రమం సక్రమంగా సాగవేరాలంటే, కాంగోలోని విమానాశ్రయాలు, ఓడరేవులు విశాఖ స్వాధీనంలోనూ కంట్రోలులోనూ వుండడం అవసరం.

మటాడి ఓడరేవును కాంగోలోని ఒక ముఠా బలవంతంగా ఆక్రమించుకోవడం ఇండియాతో సంబంధించినంత వరకు తీవ్రమైన పరిస్థితి ఎందుకల్లనంటే, భారతీయ సైనిక దళాల్లో కొన్ని, కొంతసామగ్రి ఆ ఓడరేవుకే వెడుతున్నాయి. వారు వెళ్ళేటప్పటికి ఓడరేవు విముక్తి కాకపోతే కొంత యిబ్బంది జరుగవచ్చు. మన వాళ్ళు దిగడానికి కూడా ఆటంకం ఏర్పడవచ్చు.

శ్రీ నెహ్రూ తన ప్రకటనలో యింకా ఇలా అన్నారు:

భారతీయ సైనికదళాలు కాంగోకు శాంతి కార్యం మీద వెళ్ళాయి. అక్కడ శాంతి భద్రతలను కాపాడటంలోనూ, కాంగో పార్లమెంటు సమావేశం కావడానికి వీలు కల్పించడంలోనూ మన సైన్యాలు విరాసకు సహాయపడతాయి. బల ప్రయోగానికిగానీ, పాయుధ చర్యలకుగానీ బహుశా అవసరం వుండకిపోవచ్చునని అనుకొంటున్నాను.

బెల్జియం ప్రభుత్వంపై సాటో రాజ్యాలు ముఖ్యంగా బ్రిటన్, అమెరికాలు తెగిసంతో మొత్తిడిని తీసుకొని వచ్చే ప్రయత్నంలో బెల్జియం సైన్యాలు కాంగోనుండి ఉపసంహరించ బడతాయని నేను భావించు తున్నాను. అక్కడ బెల్జియనులు వుండకపోతే ముఖా నాయకులనుండి విరాసకు పెద్దగా వ్యతిరేకత వుండదు.

లావోస్‌పై బ్రిటన్ చేసిన ప్రతిపాదనకు శ్రీ నెహ్రూ తన మద్దతు దాన్ని తెలిపారు. బ్రిటన్ ప్రయత్నాలు విజయవంతమై ఆ దేశంలో పోరాటం ఆగిపోగలదనే ఆశాభావాన్ని ఆయన

ఉయ్యూరులో పి.సి. జోషి ప్రసంగం

ఏప్రిల్ 3 వ తేదీన ఏర్పాటు

ఉయ్యూరు, మార్చి 28

భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి వర్గసభ్యుడు శ్రీ పి. సి. జోషి ఉయ్యూరులో ఏప్రిల్ 3 వ తేదీ రాత్రి 9 గంటలకు జరిగే బహిరంగసభలో ఉపన్యసిస్తారు. ఉయ్యూరు ప్రాంతంలో వామపక్షాలైన పార్టీనిధి సభలో ఆయనకు సన్మానం జరుగుతుంది.

ఆహారధాన్యాల నిల్వ

న్యూఢిల్లీ, మార్చి 22

కేంద్ర ప్రభుత్వంవద్ద మార్చి 5 వ తేదీనాటికి 21 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు నిల్వ వున్నాయని కేంద్ర ఆహార శాఖా మంత్రి శ్రీ థాపర్ నేడు లోక్‌సభలో తెలిపారు.

ప్లవ నామసంవత్సర
చైత్ర శుద్ధ నవమి రా 11-49
పునర్వసు పూర్తి

విశాలాంధ్ర

శనివారం 25-3-61

జీవన్మరణ సమస్య

అత్యంత ప్రమాదకరమైన అణ్వాయుధాలు అగ్రరాజ్యాల చేతులలో ఉన్న ఈనాడు, ప్రపంచ శాంతి స్థాపన, మానవకోటికి జీవన్మరణ సమస్యగా తయారైంది ఏ రూపంలోను జీవహింస, రక్తపాతం కూడదనే శాంతివాదులు, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన తమ దేశాలు ఎట్టి ఒడుదుడుకులు లేకుండా పురోగమించాలని కోరే జాతీయవాదులు, ప్రపంచయుద్ధం ద్వారా తమవ్యవస్థలోని వైరుధ్యాలను పరిష్కరించుకో యత్నిస్తున్న సామ్రాజ్యవాదుల యత్నాలను భగ్నం చేయటం ద్వారా సోషలిజం పురోగతికి మార్గం సుకరమౌతుందని గుర్తిస్తున్న సోషలిస్టులు, కమ్యూనిస్టులు - వీరందరూ ఈనాడు సుస్థిర శాంతిని వాంచిస్తున్నారు

మానవుడినాడు సంపాదించిన అపార శాస్త్ర విజ్ఞానాన్ని పరస్పర విధ్వంసన కుపయోగిస్తే కలిగే నష్టం, పరస్పర సహకారానికి వినియోగిస్తే కలిగే లాభం గ్రహించిన శాస్త్రజ్ఞులు, మానవతావాదులు, దీర్ఘదర్శులు యావన్మంది ప్రపంచ శాంతిని వాంచిస్తున్నారు

అయినా ప్రపంచం ఈనాటికీ నిరంతరం ఏదో ఒక మూల, కాంగోలోనో, లావోస్‌లోనో, మరోచోటనో, యుద్ధపుటంచుల వరకు నెట్టబడుతూనే ఉంది అణుక్షణంలో ఏదో ఒక రాజీ, ఏదో ఒక ఒప్పందంతో అప్పటికా ప్రమాదం వెనుకడుగు వేస్తున్నది.

అందుకు కారణమేమిటి?

అగ్రరాజ్యాలవ్వి, అణ్వస్త్ర పరీక్షల నిషేధం, నిరాయుధీకరణ - ఈ రెండు సమస్యల ప్రాధాన్యాన్ని సూత్రప్రాయంగా గుర్తిస్తున్నాయి ఇటీవల ముగిసిన కామన్వెల్తు ప్రధానుల సభ వీటి ప్రాధాన్యాన్ని మొక్కి చెప్పింది ప్రస్తుతం జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ఈ సమస్యపై ఒక ఒప్పందానికి రావాలని సోవియట్ ప్రతినిధివర్గం పట్టుబడుతున్నది ఈ సమస్యను ఏరూపంలో ఎప్పుడు చర్చించాలనే అంశంపై సోవియట్ అమెరికన్ విదేశాంగమంత్రులు జనాంతికంగా చర్చలు సాగిస్తున్నారు దీర్ఘకాలంగా వాయిదాపడిన అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై అగ్రరాజ్యాల చర్చలు జెనీవాలో తిరిగి ప్రారంభమైనాయి భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలు తనిఖీ, అందుకెర్పర్చవలసిన, స్థావరాలు, ఆస్థావరాలలో పనిచేసే సిబ్బంది - మొదలైన వివాదగ్రస్త అంశాలపై కొంత సామరస్య ధోరణితో చర్చలు జరుగుతున్నట్లు కూడా వింటున్నాం.

అవన్నీ శుభ సూచనలు

వీటన్నిటితోపాటు ప్రపంచ ప్రజావాణి, ఏమరుపాటులేకుండా సుస్థిర శాంతిస్థాపనాదీక్షను, ఐక్యకంఠంతో ఆడుగడుగున వ్యక్తం చేస్తూ జాగరూకతను ప్రదర్శించటం అవసరం

సోషలిస్టురాజ్యాలు, తటస్థ ప్రభుత్వాలు సోవియట్‌లో రష్యానాయకత్వాన, ప్రభుత్వాల స్థాయిలో శాంతిస్థాపనకై కృషి చేస్తున్నాయి ప్రపంచ ప్రజావాణి కూడా ఈ కృషికి తోడైనప్పుడే, సామ్రాజ్యవాదులు విధిలేక కొన్ని నిర్దిష్ట చర్యలకు అంగీకరించవలసి వస్తుంది అలా కానిచో మాటలలో శాంతివాంఛను వ్యక్తం చేస్తూనే, ఆచరణలో ఉద్రిక్తతను రెచ్చగొట్టే పనులను, సామ్రాజ్యవాదులు, ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదులు నిరంతరం చేస్తూనే ఉంటారు. లావోస్‌లో అమెరికన్ సామ్రాజ్యవాదులు, కాంగోలో బెల్జియం సామ్రాజ్యవాదుల ప్రత్యక్ష జోక్యం, అందుకు అమెరికన్, సామ్రాజ్యవాదుల తోడ్పాటు, ఐరాస కార్యదర్శి హామర్‌షెల్డ్ మధ్యతూ - ఇవీ నేటి తక్షణ సమస్యలు. ప్రపంచ శాంతిశక్తులు ఐక్యమై, ఈ రెండు సమస్యలలోనూ సామ్రాజ్యవాదుల, సామ్రాజ్యవాదుల కుట్రలను భగ్నం చేయటం ద్వారా, ప్రపంచ ఉద్రిక్తత తగ్గి, శాంతి స్థాపనకు మార్గంసుకరంకాగలదు

ఢిల్లీలో సమావేశమవుతున్న ప్రపంచ శాంతిసమితి సమావేశం ఇందుకు తోడ్పడే కార్యక్రమాన్ని రూపొందిస్తుందనే ఆశిస్తున్నాము

ప్రధాని నెహ్రూ నాయకత్వాన, భారత ప్రభుత్వం మొత్తంమీద శాంతి విధానాన్నే అనుసరిస్తున్నది; కాని ఎందుపలననో, ప్రపంచ శాంతిసమితి కృషిని తరచు ప్రధాని నెహ్రూ విమర్శిస్తూ ఉంటారు. కాంగ్రెసువాదులు ఈ సమావేశాలలో పాల్గొనటం ఆయనకు గిట్టనట్లుకూడా ఆయన ప్రకటనలద్వారా వ్యక్తమౌతోంది.

ఇది చాలా దురదృష్టకరం ఒకే లక్ష్యంకొరకు కృషిచేసేశాంతి శక్తులమధ్య ఐక్యత ఈ నాడు ఎంతో అవసరం అనైక్యతఅసలు లక్ష్య సాధనకే ప్రమాదకరం వాడే మాటలలో, చేసే ప్రసంగాలలో, నూచించే కార్యక్రమాలలో శాంతికి కృషిచేసే వివిధ శక్తుల్లో కొన్ని తేడా ఉండవచ్చు అభిప్రాయ భేదాలు ఏర్పడవచ్చు కాని ఇవి ఏవీకూడా ఒకరి సమావేశాలకు మరొకరు హాజరుకారాదు అనే వ్యతిరేక వైఖరి తీసుకోవలసి అశాంతిని రెచ్చగొడుతున్నారో మనం నిత్యం గమనిస్తూనే ఉన్నాము.

ఇలాంటి క్లిష్టపరిస్థితులలో ఢిల్లీలో సమావేశమౌతున్న ప్రపంచ శాంతిసమితి సమావేశానికి విశేష ప్రాధాన్యమున్నది

భారతదేశంలో ప్రపంచ శాంతి సమితి సమావేశం జరగటం ఇదే మొదలు. సుమారు 70 దేశాల నుండి ప్రతినిధివర్గాలు మహాసభకు హాజరవుతున్నవి ప్రముఖ శాస్త్రజ్ఞులైన జె. డి బెర్నాల్, ప్రఖ్యాత న్యాయవాది డియన్ ప్రిట్ మొదలైన వారనేకులు సభకు హాజరవుతున్నారు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పచ్చే ప్రతినిధులు ఈచర్చలలో పాల్గొంటున్నారు.

ఒకడేశం అంతరంగిక వ్యవహారాలలో మరొక దేశం జోక్యంకతిగించుకోకుండా, విభిన్న వ్యవస్థలుగల దేశాల మధ్య శాంతియుత సహజీవనం సాధ్యమనే సూత్రానికి కట్టుబడి ప్రతి ఒక్క దేశము వ్యవహరించినప్పుడే ప్రపంచశాంతి సాధ్యం

ఈ సూత్రాలను సామ్రాజ్యవాదులు నిరంతరం ఉల్లంఘిస్తూ ఉండడంవల్లనే ప్రపంచంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడుతున్నది

సోవియట్ రష్యాపైకి ఆర్ బి 47 గూఢచారి విమానాన్ని పంపి, ఐసెన్‌హోవర్ గత జూన్ నెలలో శిఖరాగ్ర సమావేశాన్ని భగ్నం చేశాడు ఇతర దేశాల సరిహద్దులను ఉల్లంఘించి, గూఢచారి విమానాలనుపంపడం అంతర్జాతీయ సూత్రాలకు విరుద్ధం ఆ సంగతి అమెరికాకు తెలుసు బనా ఆ సూత్రాన్ని అమెరికా పాటించలేదు అలా పాటించేటట్లు చేయటానికి, గత జూన్ నెలనుండీ నేటివరకూ సోవియట్ రష్యా, ఇతర తటస్థరాజ్యాల సహాయంతో శాంతి స్థాపనకై చేసిన పోరాటం జగద్విదితం ఐక్యరాజ్యసమితి వేదికపైనుండి సోషలిస్టు, తటస్థ రాజ్యాల అధినేతలు ఒక్కొక్కరే శాంతి వాంఛను వ్యక్తికరించి, వలస విధానాన్ని ఖండించి, కాంగో లో బెల్జియం ముదాక్రమణను నిరసించి ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని అమెరికాకు వ్యతిరేకంగా మూర్చటంతో, ఐసెన్‌హోవర్ ఎన్నికలలో ఓడి కెన్నెడీ గెలిచి, ఇకముందు రష్యాపైకి గూఢచారి విమానాలను పంపమని కెన్నెడీ ప్రకటించవలసింది.

శాంతి స్థాపనకు ఎంతటి పట్టుదల, విశ్వాసం, చిత్తశుద్ధి, దీక్ష అవసరమో నిరూపించేందుకు ఈ ఒక్క అంశమే చాలు

లావోస్‌లో అమెరికన్‌సామ్రాజ్యవాదుల జోక్యం, కాంగోలో బెల్జియం సామ్రాజ్యవాదుల ప్రత్యక్ష జోక్యం, అందుకు అమెరికన్, సామ్రాజ్యవాదుల తోడ్పాటు, ఐరాస కార్యదర్శి హామర్‌షెల్డ్ మధ్యతూ - ఇవీ నేటి తక్షణ సమస్యలు. ప్రపంచ శాంతిశక్తులు ఐక్యమై, ఈ రెండు సమస్యలలోనూ సామ్రాజ్యవాదుల కుట్రలను భగ్నం చేయటం ద్వారా, ప్రపంచ ఉద్రిక్తత తగ్గి, శాంతి స్థాపనకు మార్గంసుకరంకాగలదు

ఢిల్లీలో సమావేశమవుతున్న ప్రపంచ శాంతిసమితి సమావేశం ఇందుకు తోడ్పడే కార్యక్రమాన్ని రూపొందిస్తుందనే ఆశిస్తున్నాము

ప్రధాని నెహ్రూ నాయకత్వాన, భారత ప్రభుత్వం మొత్తంమీద శాంతి విధానాన్నే అనుసరిస్తున్నది; కాని ఎందుపలననో, ప్రపంచ శాంతిసమితి కృషిని తరచు ప్రధాని నెహ్రూ విమర్శిస్తూ ఉంటారు. కాంగ్రెసువాదులు ఈ సమావేశాలలో పాల్గొనటం ఆయనకు గిట్టనట్లుకూడా ఆయన ప్రకటనలద్వారా వ్యక్తమౌతోంది.

ఇది చాలా దురదృష్టకరం ఒకే లక్ష్యంకొరకు కృషిచేసేశాంతి శక్తులమధ్య ఐక్యత ఈ నాడు ఎంతో అవసరం అనైక్యతఅసలు లక్ష్య సాధనకే ప్రమాదకరం వాడే మాటలలో, చేసే ప్రసంగాలలో, నూచించే కార్యక్రమాలలో శాంతికి కృషిచేసే వివిధ శక్తుల్లో కొన్ని తేడా ఉండవచ్చు అభిప్రాయ భేదాలు ఏర్పడవచ్చు కాని ఇవి ఏవీకూడా ఒకరి సమావేశాలకు మరొకరు హాజరుకారాదు అనే వ్యతిరేక వైఖరి తీసుకోవలసి

అమరవీరులకు శ్రద్ధాంజలి

పలుప్రాంతాలలో బహిరంగ సభలు

అంబాలా, మార్చి 28

సరిగ్గా ఈనాటికి 30 సంవత్సరాల క్రిందట లాహోరు సెంట్రల్ జైలులో వురితీయబడ్డ అమరవీరుడు సర్దార్ భగత్ సింగ్, ఆయన సహచరులు సుఖదేవ్, రాజగురులకు శ్రద్ధాంజలి సమర్పించడానికి నేడిక్కడ సభ జరిగింది.

ఉరితీయబడిన తెరువాత ఆ వీరుల భౌతిక దేహాలకు దహన సంస్కారాలు జరిపిన ప్రదేశంలో సముచితమైన స్మారకస్తూపాన్ని నిర్మించాలని కోరుతూ సభలో తీర్మానం చేశారు.

ఈ వీరులకు దహన సంస్కారాలు జరిపిన ప్రదేశం యిటీవలనే పాకిస్తాన్ నుండి భారతదేశానికి బదిలీ చేయబడింది.

మృతవీరుల స్మారకచిహ్నాలు

నెలకొల్పడానికి పంజాబ్ ప్రభుత్వ నిర్ణయం

ఫిరోజ్‌పూర్, మార్చి 28

స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన వీరుల స్మారకచిహ్నాలను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పనలచిందని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ పర్తాప్ సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ నేడిక్కడ తెలియజేశారు.

భగత్ సింగ్, ఆయన సహచరులు సుఖదేవ్, రాజగురుల భౌతిక దేహాలకు దహన సంస్కారం జరిగిన ప్రదేశంలో నేడు మొట్టమొదటిసారిగా వురితీయబడిన సంస్మరణ సభజరిగింది.

ఆ సందర్భంలో సర్దార్ ప్రతాప్ మాట్లాడుతూ, వృత్తపీకుల జ్ఞాపకార్థం స్తూపాలకు, కీలుబిగ్రహాలను నెలకొల్పడానికి బదులు వారిపేరిట స్కూళ్ళను, ఆసుపత్రులను నిర్మించడానికి ప్రభుత్వం యిష్టపడుతుందని చెప్పారు.

1857 నుండి స్వాతంత్ర్యంకోసం పోరాడి మరణించినవారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తూ సభలో తీర్మానం చేశారు.

ఈ వీరులకు దహన సంస్కారాలు జరిపిన ప్రదేశం యిటీవలనే పాకిస్తాన్ నుండి భారతదేశానికి బదిలీ చేయబడింది.

మృతవీరుల స్మారకచిహ్నాలు

నెలకొల్పడానికి పంజాబ్ ప్రభుత్వ నిర్ణయం

ఫిరోజ్‌పూర్, మార్చి 28

స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన వీరుల స్మారకచిహ్నాలను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పనలచిందని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ పర్తాప్ సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ నేడిక్కడ తెలియజేశారు.

భగత్ సింగ్, ఆయన సహచరులు సుఖదేవ్, రాజగురుల భౌతిక దేహాలకు దహన సంస్కారం జరిగిన ప్రదేశంలో నేడు మొట్టమొదటిసారిగా వురితీయబడిన సంస్మరణ సభజరిగింది.

ఆ సందర్భంలో సర్దార్ ప్రతాప్ మాట్లాడుతూ, వృత్తపీకుల జ్ఞాపకార్థం స్తూపాలకు, కీలుబిగ్రహాలను నెలకొల్పడానికి బదులు వారిపేరిట స్కూళ్ళను, ఆసుపత్రులను నిర్మించడానికి ప్రభుత్వం యిష్టపడుతుందని చెప్పారు.

1857 నుండి స్వాతంత్ర్యంకోసం పోరాడి మరణించినవారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తూ సభలో తీర్మానం చేశారు.

ఈ వీరులకు దహన సంస్కారాలు జరిపిన ప్రదేశంలో సముచితమైన స్మారకస్తూపాన్ని నిర్మించాలని కోరుతూ సభలో తీర్మానం చేశారు.

ఈ వీరులకు దహన సంస్కారాలు జరిపిన ప్రదేశం యిటీవలనే పాకిస్తాన్ నుండి భారతదేశానికి బదిలీ చేయబడింది.

లుముంబా నగర్‌లో భగత్‌సింగ్‌కు శ్రద్ధాంజలి

విజయవాడ, మార్చి 28

భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరుగనున్న లుముంబానగర్‌లో నేటి రాత్రి జరిగిన వలంటీర్ల సమావేశంలో సర్దార్ భగత్‌సింగ్ పవిత్ర స్మృతికి జోహార్లు అర్పించారు. నగరంలోని వివిధ శిబిరములనుండి వలంటీర్లు, కార్యకర్తలు 200 మంది హాజరైన ఈ సమావేశానికి ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. వలంటీర్ల దళ నాయకుడు శ్రీ కొల్లి నాగేశ్వరరావు గారు భగత్ సింగ్ ఫొటోలను చూపుతూ, భగత్‌సింగ్, లుముంబా కంటే విప్లవవీరులు ఆకాలంలో నాకు వేరే సమయం ఎంతోదూరంలో లేదన్నారు. వారి ఆశయసాధనకు కోట్లాది ప్రజలు పోరాడుతున్నారనీ, వారి త్యాగాలు ఎన్నటికీ వృథాపోవనీ అన్నారు.

శ్రీ పరకాల పట్టాభిరామారావు గారు భగత్‌సింగ్ జీవిత విశేషాలను తెలియజేశారు.

శ్రీ రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ, ఎక్కడో ఆఫ్రికా ఖండంలోని కాంగోలో లుముంబాను సామ్రాజ్యవాదులు, వారి ఏజెంట్లు హత్యచేస్తే యావత్ ప్రపంచమూ ఒక్కటిగా నిలబడి ఖండించిందనీ, ప్రపంచ ప్రజలలో వచ్చిన చైతన్యాన్ని ఈ సంఘటన తెలుపుతుందనీ అన్నారు. అచిరకాలంలోనే ఈ విప్లవ వీరుల ఆశయాలు నెరవేరుతాయనీ, కష్టించేవారు ఒకరూ సుఖించేవారు మరొకరూ కాకుండా అందరూ శ్రమించి, అందరూ సుఖించే సమాజం ఏర్పడుతుందనీ అన్నారు.

సర్దార్ భగత్‌సింగ్ జిందాబాద్, స్వతంత్ర భారత్‌కీ జై, కమ్యూనిస్టు పార్టీకి జై అను నినాదాలతో సభా ప్రదేశం ప్రతిధ్వనించింది.

ఆ తరువాత మహాసభ నిర్వహణలో వలంటీరుదళాల కర్తవ్యం గురించి శ్రీ రాజేశ్వరరావుగారు మాట్లాడారు. లుముంబానగర్‌లో పనుల నిర్వహణకు వేటలవారీగా వలంటీర్లు బాధ్యతలు తీసుకున్నారు.

జపాన్‌లో ట్రాక్టర్ డ్రైవర్ల సమ్మె

టోకియో, మార్చి 22

రవాణా కాసానాన్ని సవరించకూడదనీ, జీతాలు పెంచాలనీ, పని గంటలు తగ్గించాలనీ డిమాండుచేస్తూ జపాన్ జాతీయ హైవే ట్రాన్స్‌పోర్ట్ కార్మిక సమ్మె నంత తీవ్రమైనవి కావు. కారాదు

ప్రధాని నెహ్రూ ఈసమస్యపై తన వైఖరి పునరాలోచించుకోవటం అవసరం.

ఆధ్యాన్ని నిన్న ఉదయం రెండు గంటలపాటు 36 వేలమంది టాక్సీ డ్రైవర్లు సమ్మె చేశారు

తిన్నలితంగా జపాన్‌లో 20 వేల టాక్సీలు ఎక్కడికక్కడ నిలచిపోయాయి. టోకియో నగరంలో 8 వేల టాక్సీలం ఆగిపోయాయి. మరికొన్ని టాక్సీలం, డ్రైవర్ల కోరికలను తెలియజేసే అట్టలతో బారులుతీరి ఊరేగాయి.

పబ్లిక్ శాఖలో ప్రమోషన్లు

శ్రీ అల్లూరి వరణ

హైద్రాబాద్, మార్చి 22

పబ్లిక్ శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ, పి.డబ్ల్యు.డి.పద్దుల శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంలో ఇలా ప్రసంగించారు

(ఈ ప్రసంగం తొలిభాగాలను నిన్ననే ఇచ్చాం—సం.)

ప్రావిడెంటుఫండు దరఖాస్తులను మేస్త్రీలకు అందించవలసిందిగా, చీఫ్ ఇంజనీరు ఇతర ఇంజనీర్లకు ఉత్తరువు చేశాడు.

ఏదో ప్రత్యేక పరిస్థితులలోతప్ప మామూలుగా ఒక సబ్ డివిజన్ నుండి ఇంకొక సబ్‌డివిజనుకు డ్రైవర్లను, క్లీనర్లను బదిలీ చేయరు. స్థానికంగా తక్కిదుపారదిన మేస్త్రీలను సూపర్‌వైజర్లుగా ప్రమోట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చేవిషయాన్ని, తెలంగాణా వుద్యోగుల సంఘాన్ని గుర్తించే విషయాన్ని ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తున్నది. బాల బాలికా విద్యాభివృద్ధి పథకాన్ని విస్తరింపజేస్తామని మంత్రి చెప్పారు.

ఒక హైదరాబాద్ కార్మికుని కుటుంబానికి గ్రాట్యుయిటీ ఇవ్వడంలో ఆలస్యం జరిగి - మాట నిజమేనని ఒప్పుకున్నారు. అందుకు సంబంధించిన కాగితాలు రెవెన్యూశాఖలో చిక్కుపోయినవనీ, ఆ సమస్యనంతనూ త్వరలో పరిష్కరిస్తామనీ తెలిపారు.

మంత్రి సమాధానమిచ్చిన తర్వాత కోత తీర్మానాలన్నీ టిపీ ఓటుకు పెట్టగా వీగిపోయాయి.

విశాఖలోని బర్మా షెల్ గిడ్డంగులు

ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటున్నదని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 23

విశాఖపట్నంలోని బర్మాషెల్ కంపెనీకి చెందిన నూనె నిల్వకేంద్రాలను బర్మా షెల్ నూనె సరఫరా కంపెనీకి కాలు కిస్తూ చేసుకొన్న ఒడంబడికను రక్షణ శాఖ రద్దుచేసిందనీ, ఇప్పుడానిల్వ కేంద్రాన్ని బర్మాషెల్ ప్రభుత్వ యాజమాన్యాధీన ఇండియన్ ఆయిల్ కంపెనీకి బదిలీ చేస్తున్నదనీ నేడు లోక్‌సభలో ఓసులు, చమురు శాఖా మంత్రి శ్రీ కె. డి మాళవియా తెలియజేశారు.

తమకు కాలంచిన ప్రదేశంలో బర్మాషెల్ కంపెనీ పాత కొన్ని టాంకులను, కట్టడాలను నిర్మించినందున వీటికి తగినపరిహారాన్ని బర్మాషెల్ కంపెనికి భారతప్రభుత్వం ఇవ్వవలసివున్నదని మంత్రి చెప్పారు.

ఈ నిల్వ కేంద్రంలో ఎంత నూనెను నిల్వచేయడానికి వీలున్నదో చెప్పగలరా అని ప్రశ్నించగా ఆ విషయం చెప్పడం ఉచితంకాదని మంత్రి చెప్పారు.

బహుజన ముద్రణాలయ ఆరంభోత్సవం

హైద్రాబాద్, మార్చి 28

వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజల సంక్షేమార్థం ఏర్పాటయిన బహుజన ట్రస్ట్ అనే సంస్థవారి బహుజన ముద్రణాలయాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నేడిక్కడ ఆరంభించారు.

ఆ సందర్భంలో ప్రసంగిస్తూ షెడ్యూల్డ్ కులాల, తెగల ప్రజలపట్ల సర్వత్రా సానుభూతి ప్రకటిత మవుతున్నదనీ, కాని ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజల విషయం ఆట్టే పట్టించుకోవడం జరగడంలేదనీ, వారందరినీ సంఘటితపరచవలసిన అవసరం ఎంతైనా వున్నదనీ చెప్పారు.

సభకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు. బహుజనట్రస్టు కార్యదర్శి శ్రీ గొట్టిపర్చున్ని దాని కార్యకలాపాలపైన ఒక నివేదికను సమర్పించారు.

తూర్పు పాకిస్తాన్‌లో అతినిరాడంబరంగా జరిపిన పాకిస్తాను దినోత్సవాలలో అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ పాల్గొన్నారు.

అంగోలాపై చర్చకు ఐరాస నిర్ణయం

సమావేశంనుండి పోర్చుగల్ వాకౌట్

ఐరాస, మార్చి 28

అంగోలా సమస్యను ఎజెండాలో చేర్చాలని ఐకరాజ్యసమితి సర్వసభ్య సమావేశం నేడు నిశ్చయించింది.

అంగోలా సమస్యను సర్వసభ్య సభలో చర్చించాలనే ప్రతిపాదనకు 79 ఓట్లు అనుకూలంగానూ 2 ఓట్లు ప్రతికూలంగాను వచ్చాయి. 8 దేశాలు ఓటింగులో పాల్గొనకుండా గైరహాజరయ్యాయి.

స్పెయిన్, దక్షిణాఫ్రికా ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఓటు చేశాయి. బ్రిటన్, హాలెండు, ఆస్ట్రేలియా, బెల్జియం, డొమినికన్ రిపబ్లిక్, ఫ్రాన్సు, లక్సెంబర్గ్, పనామాదేశాలు గైరు హాజరయ్యాయి.

పోర్చుగల్ వాకౌట్

అంగోలా కిల్లోల పరిస్థితిలో ఐరాస జోక్యం కల్పించుకొంటున్నందుకు నిరసనగా పోర్చుగల్ ప్రతినిధి సమావేశంనుంది వాకౌటు జరిపారు.

సర్వసభ్య సమావేశం ఈ సమస్యపై చర్చ జరిపినప్పుడు తాము పాల్గొనబోమని పోర్చుగల్ ప్రతినిధి ఆన్నారయ.

అంగోలాలో ఈ మధ్య జరిగిన కల్లోలాలను బాహ్యశక్తులు ప్రోత్సహించాయనే పోర్చుగల్ వాదనను లైబీరియా ప్రతినిధి శ్రీ టూ పర ఖండించారు.

పోర్చుగల్ ప్రభుత్వం నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా అంగోలా ప్రజలే తిరుగుబాట్లు జరిపినట్లు ప్రజలే తిరుగుబాటుదారులలో చేరినట్లు భ్రమపడుతున్నదని ఆయన అన్నారయ.

ఇక్కడ ఉన్న విదేశీయులకు వార్తా సంస్థలకు వారి పత్రికా కార్యాలయాలకు మధ్య సంబంధాలను మెరుగుపర్చాలని నిర్ణయించాము ఈలోపున ఐక్యరాజ్యసమితి విదేశీ విలేకరుల కేంద్ర బ్యూరో ఆఫీసునుగాని, తాము ఉంటున్న ఆఫీసులు, హోటళ్ళ బోర్డులు, బ్యూరో గ్రాము సౌకర్యాలనుగాని ఫిలియోదించుకోవచ్చునని ఆయన అన్నారు

సోవియట్ యూనియన్‌కు చెందిన విదేశీ విలేకరుల వార్తలపై "సెన్సార్‌షిప్పు"ను తొలగించినందుకు పాశ్చిమ దేశాలలో అమెరికా విదేశాంగశాఖ నేడు సంతోషాన్ని వెల్లడించింది.

లావోస్ పోరులో వియత్నాం సేనలు?

విద్రోహ ప్రభుత్వ ఉపప్రధాని ఆరోపణ

వియంతియాన్, మార్చి 22

థాయ్‌లాండుకు సరిహద్దున ప్రవహిస్తున్న మెకాంగ్ నదికి 40 మైళ్ళ దూరానగల తమ ప్రభుత్వ సేనలతో ఉత్తర వియత్నాం సైనికులు ప్రధానంగా రెండు రెజిమెంటులున్న తల పడ్డాయని లావోస్ విద్రోహ ప్రభుత్వ ఉపప్రధాని, రక్షణమంత్రి ఆయన జనరల్ ఫౌమీనోసవాన్ నేడు ఆరోపించారు.

ఆ సైన్యాలకు భారీ ఫిరంగుల మద్దతుకూడావున్నదన్నారు.

ఇప్పటివరకూ తమపైన జరిగిన దాడులన్నిటినీ తమ సైన్యాలు త్రిప్పికొట్టాయని చెప్పారు.

ఇది ఇలావుండగా వియంతియాన్‌లో వున్న విదేశీయ సైనికవర్గాలవాయు యాదాడి చాలా స్వల్పమైనదని అంటున్నారు. అయితే ఆ ప్రాంతం అంతటా విప్లవసేనలలో భాగమైన పాథెట్‌లావో సైనికులు చొరబడి పనిచేస్తున్నారని అంటున్నారు.

ఆ పోరుసాగే ప్రాంతానుండి దక్షిణానికి, తూర్పుకుపోయే రోడ్డు ఇంతకాలంగా యీ విద్రోహ ప్రభుత్వ సేనలచేతుల్లో వుంటున్నప్పటికీ, అది ఇప్పుడు ప్రమాదపరిస్థితికి లోనైనదని చెప్పారు.

ఉత్తరాన పాథెట్‌లావోకు బలమైన కేంద్రంగావున్న ప్రాంతంలోని విద్రోహసేనలు నిరుత్సాహపడిపోయాయనీ, ప్రతిరోజూ వారిలోనుండి అనేకమంది, పారిపోవడమో, లేక పాథెట్‌లావో సేనలలో చేరిపోవడమో జరుగుతున్నదనీ వియంతియాన్‌కు వేరుతున్న వార్తలు తెలుపుతున్నాయి.

ఫొంగ్ననగరం విప్లవ సేనల వశం

హానోయ్, మార్చి 22

దుర్గంకేంద్రంగా తయారుచేస్తున్న ఫొంగ్ నగరాన్ని విద్రోహ సేనలనుండి విప్లవసేనలు ఊడలాక్కొన్నాయని పాథెట్‌లావో రేడియో ప్రకటించిన వార్తను నేడు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

విద్రోహసేనలను పాథెట్‌లావో సేనలు వెన్నాడి తయమురువున్నాయనీ, క్వియాంగ్ ఖోవాంగ్‌కు ఆగ్నేయ దిశలో వారిని చక్రబంధంలో చుట్టి వేయడానికి ప్రయత్నిస్తున్నాయనీ ఆ రేడియో ప్రకటించింది.

భారత ఫిల్మ్‌ఫైన్ దేశాలు వర్తకం ఒడంబడిక చేసుకొనవలసిన అవసరముందని ఉభయదేశాల వాణిజ్య పరిక్రమ మంత్రులు అంగీకరించారు.

అమెరికన్ వ్యతిరేక చర్యల కమిటీని రద్దు చేయాలి

అమెరికన్ ప్రొఫెసర్ల ఆందోళన

న్యూయార్క్, మార్చి 23

అమెరికన్ వ్యతిరేకచర్యల కమిటీని రద్దుచేయాలంటూ కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు చెందిన 250 మంది అమెరికన్ ప్రొఫెసర్లు నిన్న ఒక ప్రకటన చేశారు.

ఈ కమిటీ పదే పదే అమెరికన్ పౌరుల స్వాతంత్ర్యాన్ని అపహరిస్తున్నదనీ, ముఖ్యంగా వాక్, సభా స్వాతంత్ర్యాలను అరికట్టుతున్నదనీ అమెరికన్ ప్రొఫెసర్లు తమ ప్రకటనలో తెలియజేశారు.

నైరుతి ఆఫ్రికాకు ఐరాస సంఘం

పంపించాలని ధర్మకర్తృత్వ సంఘం నిర్ణయం

ఐరాస, మార్చి 28

దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిరంకుశ చిహ్నాలను ఏర్పాటుచేస్తూ నైరుతి ఆఫ్రికాలోని ప్రమాద పరిస్థితిని పరిశీలించడానికి వెళ్ళి రావలసిందిగా ఐరాస సైరుతి ఆఫ్రికా సంఘాన్ని కోరుతూ ధర్మకర్తృత్వ సంఘం నేడు తీర్మానించింది. సర్వసభ్యసమావేశం నిర్దేశించిన కర్తవ్యాలను సాధించినట్లు ఈ సంఘం ప్రకటించింది.

ఐరాస సైరుతి ఆఫ్రికా సంఘాన్ని ధర్మకర్తృత్వ సంఘం అభినందించింది.

తీర్మానానికి అనుకూలంగా 76 దేశాలు ఓటువేశాయి. వ్యతిరేకంగా ఎవరూ ఓటు చేయలేదు. ఆరుదేశాలు గైరహాజరయ్యాయి. తీర్మానాన్ని ఆఫ్ఘనిస్తాన్, భారతదేశం, ఘ్యానా, ఇండోనేషియా, ఘనా, గినీ, మాలి, అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా మున్నగు 24 దేశాలు ప్రతిపాదించాయి.

దక్షిణాఫ్రికా దమ్యత్వ సంఘాన్ని సైరుతి ఆఫ్రికాలో ప్రవేశించనివ్వక పోవడం ప్రయోగం చేసే సమస్యే శేషని చర్చల సందర్భంలో సూచించబడింది.

అనుబంధ పద్దులపై శాసనసభ చర్చ

శ్రీ దూర్వాసుల సుబ్బారావు ప్రసంగం

హైద్రాబాద్, మార్చి 24

"ఈ పద్దులలో ఒక్కొకళలోనైనా డబ్బు దుర్వినియోగం కాకుండా సద్వినియోగ మవుతూవుండే పద్ధతులను మంజూరు చేయవచ్చు. దాని అన్నిశాఖలలోనూ డబ్బు దుబారా అవుతున్నది"అని శ్రీ దూర్వాసుల సుబ్బారావు (కం. ప్ర ప.) నేడు శాసనసభలో చెప్పారు.

అనుబంధ పద్దులపై చర్చను ఆరంభిస్తూ శ్రీ సుబ్బారావుగారు ప్రసంగించారు. ఇంకా ఇలా అన్నారు:

"ఆహారోత్పత్తి పెరగడంలేదుగాని ఆకలి పెరుగుతున్నది. సంపదపెరగడం లేదుగాని సంతానోత్పత్తి పెరుగుతున్నది. అందుకే కుటుంబ నియంత్రణ లాంటి పథకాలు చేబడుతున్నారు.

"మామూలు రైతులకు ఎరువులు అందడంలేదు. అందుకోసం ఘనా తిప్పలు పడుతున్నారు.

"పెద్దాపురం - పడ్డమూడి రోడ్డు చాలా అధ్వాన్నంగావుంది. ఆమార్గాన పోయే బండ్లు, మోటారుకార్లు విరిగిపోతున్నాయి. ఎన్నిసార్లు స్థానికాధికారుల దృష్టికి తెచ్చినా వీచర్య తీసుకోలేదు.

ఈ రోడ్లు బాగుపడాలంట

విద్యుత్ సప్లయిలో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం అవసరం

విద్యుచ్ఛక్తిశాఖ పద్దుపై చర్చ ప్రారంభిస్తూ శ్రీ కాశిరెడ్డి డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 28

"రాష్ట్రంలో ఎక్కువభాగం మెట్టప్రాంతం. వ్యవసాయోత్పత్తికి ఎక్కువగా బావులూ, వాసలపైనే ఆధారపడాల్సి వస్తోంది. అనేక ప్రాంతాల్లో భూమిసాగు అసాధ్యంగావుంది. ఈదృష్ట్యానూ, అధికోత్పత్తి అవసరం వున్నందునా, ప్రభుత్వం విద్యుచ్ఛక్తి సప్లయి చేయడంలో వ్యవసాయ రంగానికి ప్రథమ ప్రాధాన్యత నివ్వాలి" అని నేడు రాష్ట్రశాసనసభలో విద్యుచ్ఛక్తిశాఖ పద్దుపై చర్చ ప్రారంభిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కాశిరెడ్డి సూచించారు. మిగతా సభ్యులూ ఇదే సూచించారు.

శ్రీ కాశిరెడ్డి

ఇంతకుముందు పబ్లిక్ వర్క్స్ — త్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు రు. 16 కోట్ల 60 లక్షలు ఖర్చు

కాగల పద్దును సభవారి ఆమోదంతో సంప్రతిపాదించారు.

శ్రీ కాశిరెడ్డి తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

"గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేసేందుకు ప్రభుత్వం పాత్ర నానాటికి తీసికట్టు నాగంభొట్లు అన్న చందంగావుంది. 1960-61 సంవత్సరాలలో 400 గ్రామాలకు విద్యుత్ సప్లయి చేయాలనుకున్నా లక్ష్యాన్ని విద్యుచ్ఛక్తి బోర్డువారు సాధించ లేకపోయింది. పైగా ఈ సంవత్సరం 125 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలని తల పెట్టింది. అంటే దానర్థం, ఇప్పటున్న ఆర్థిక కష్టాలతో, గత సంవత్సరంలో విద్యుచ్ఛక్తి రాకమిగిలిపోయిన గ్రామాలకు కూడా విద్యుచ్ఛక్తిని ప్రభుత్వం సప్లయి చేయలేక పోవచ్చుననే. ఇక తృతీయ ప్రణాళికలో ఈ లక్ష్యాన్ని సూచి పెద్దగా చెప్పకుంది. ఏమంటే తృతీయ ప్రణాళికాలంలో 8 వేల గ్రామాలకు విద్యుత్ సప్లయి చేయాలని తన సంకల్పమని ప్రభుత్వం చెప్పుతుంది. కాని ఆ సంఖ్యను 925 గ్రామాలకు కుదించింది. ఈపద్ధతిలోనే మన అభివృద్ధి వుంటే ఎప్పటికి రాష్ట్రం విద్యున్మయం కాగలదు?

ఏ గ్రామానికైనా విద్యుచ్ఛక్తి సప్లయి చేసినందుకుగాను 10 శాతం ప్రతిఫలంముట్టచెప్పాలనిబలవంతంచేయడం జరుగుతోంది. ఒకవైపున ప్రభుత్వం విద్యుచ్ఛక్తి సప్లయి విషయంలో పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలకు అసాధారణ సౌకార్యాలు కల్పిస్తుండగా, వారికన్న చాల పేదలైన గ్రామంలోని రైతాంగానికికూడా అసాధ్య సౌకర్యాలను ఎందుకు కల్పించడంలేదో అర్థం చేసుకోలేకుండా వున్నాను. ఉత్పత్తి అధికం చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో కోరుకుంటున్నట్లయితే అది గ్రామాలకు విరివిగా విద్యుచ్ఛక్తిని సప్లయి చేయాలి. కొంతనష్టపోయినా సరే ఇది అవసరం.

మంజూరైన పథకాల గతి

"గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తృతీకరణకై ద్వితీయ ప్రణాళికలో రు. 2 కోట్లు 70 లక్షలు కేటాయించగా, అందులో చాల మొత్తం కేవలం ట్రాన్స్‌మిషన్ లైన్లు వేయడానికి, విని యోగించారనీ, గ్రామీణ విద్యుద్దీకరణకు చాల తక్కువ మొత్తాన్నిఖర్చు చేశారని సాతు సమాచారం అందింది. అదేవిధంగా రెండు మూడు సంవత్సరాలక్రిందటనే మంజూరైవున్న పథకాలు యింకా నానుతూనే వున్నాయి. దర్శి, పాదిలి తాలూకాలలో ఈ పరిస్థితి కళ్ళకు కట్టినట్లు అవుపిస్తుంది. ఒకవైపున ఊళ్ళమీదుగా లైన్లు వేస్తున్న ప్పటికీ ఆ గ్రామాలకు మాత్రం విద్యుచ్ఛక్తియివ్వడంలేదు విద్యుచ్ఛక్తి సప్లయి చేసిన గ్రామాలలో సహితం హరిజనపేటలకు, కిరాతక గ్రామాలకూ లేదు."

మూడు సందర్భాలలో సుమారు రు. 2 లక్షల కొరకు కాంట్రాక్టర్లకు మితిమీరిన ధనం చెల్లించడం జరిగిందనీ ఈ విషయం 1960 ఆడిట్ రిపోర్టులో కూడావుందనీ శ్రీ కాశిరెడ్డి తెలియజేశారు. ఈ అవకతవకల్ని సూచి ప్రభుత్వం ఏమిచర్య తీసుకున్నదని ప్రశ్నించారు. ఉద్యోగులపట్ల పక్షపాతం లేకుండా చర్యలు తీసుకోవాలనీ, ముఖ్యంగా బిల్ కలెక్టర్ల పట్ల పక్షపాతంగా ప్రవర్తించాలనీ కోరారు.

సవతితల్లి ప్రేమ

తరువాత కాంగ్రెస్ సభ్యులు శ్రీమతి రుక్మిణీదేవి మాట్లాడుతూ గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సప్లయిచేయడంలో సవతితల్లి ప్రేమ కనపడుతుందన్నారు. తాను 7 సంవత్సరాలుగా శాసనసభ్యురాలుగా వుంటున్నా, యింతవరకు మడకసిర విలేజ్ వర్గ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి లేదని విమర్శించారు. ఈ నియోజకవర్గానికి రెండు పథకాలు వేశారు. కాని వాటి కతేమైందో ఆ దేవుడికే తెలియాలన్నారు.

శ్రీ పి. గోపాలరెడ్డి (కాం): చిత్తూరు జిల్లాలోని సత్యవాడు తాలూకా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయికి గానుగ డబ్బు కేటాయించాలి. శ్రీశైలం ప్రాజెక్టునగూర్చి చాలా చాలాచెప్పారు. కాని దానికి కేటాయించింది తక్కువ. నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరాలి. అలా అయితే మన వనరులను రాష్ట్ర విద్యాభివృద్ధికి వినియోగించుకోవచ్చు.

శ్రీ దొడ్డా నర్సయ్య (కమ్యూ): శ్రీశైలం ప్రాజెక్టును ప్రస్తుత ప్రణాళికలోనే నిర్మిస్తానని ప్రభుత్వం గట్టిహామీ యివ్వాలి. మహారాష్ట్ర ముఖ్యమంత్రి చెదిరింపులవ్యవస్థాపై ఇది మరీ అవసరం. నల్లగొండ జిల్లా వ్యవసాయాభివృద్ధికి ముఖ్యంగా ప్రకృతి దయాదాక్షిణ్యాలపైనే, బావులపైనే ఆధారపడుతోంది. అక్కడ వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాలూ ఎక్కువ. ఆ జిల్లాలో మొత్తం సాగుకు లాయకైనభూమి 1959-60 లో 2.11 లక్షలుండి. కాని ప్రస్తుత ఫసలీలో ఇది 1 లక్షా 26 వేల ఎకరాలు మాత్రమే వుంది. చివరకు ఎకరా పంటకూడా రూపాయలలో అయిదణాలకు పడిపోయింది. దీన్ని బట్టి నల్లగొండజిల్లాలో ఉత్పత్తిని అధికం చేయడంలో విద్యుచ్ఛక్తి ఎంతటి పాత్ర వహించగలదో బోధపడుతుంది. చాలా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి అయిందనిచెప్పే గొప్పలు చాలా లోపభూయిష్టమైనవి. ఉదాహరణకు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని చిలుకూరు గ్రామంలో 20 బావులకు విద్యుత్ సప్లయికి కనెక్షన్లకోసం డబ్బు డిపాజిట్ అయినా మూడు బావులకు మాత్రమే విద్యుచ్ఛక్తి లభించింది. తీరా విచారించితే ప్రతి గ్రామానికి అవసరమైన లోడ్‌ను యిచ్చినట్లయితే ప్రతి సంవత్సరంఆసేక గ్రామాలకువిద్యుచ్ఛక్తి సప్లయిచేయాలన్న లక్ష్యం నెరవేరదని అధికారులు చెప్పారు. అందుకనే ఇది ఆత్మవంచన అనేది.

శ్రీశేషాద్రి (కాం): గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయిచేయడంలో చాలా అన్యాయం జరిగింది. రెండు ప్రణాళికల్లో మనం 1726 గ్రామాలకు విద్యుత్ సప్లయిచేస్తే, తృతీయ ప్రణాళికలో అంత కన్నా రెట్టింపు ఖర్చు చేసి కూడా తక్కువ గ్రామాలకే సప్లయి చేయడం ఆశ్చర్యకరం. విద్యుచ్ఛక్తి శాఖలోని వివిధ శాఖలమధ్య సమన్వయంలేదు. ఫలితంగా బాధపడేది గ్రామాలే.

శ్రీమతి జయలక్ష్మీదేవమ్మ (కాం): ఎలక్ట్రిసిటీయూనిట్ రేట్ల విషయంలో ఆంధ్ర, తెలంగాణాలమధ్య సమన్వయం అవసరం.

శ్రీ బసవమానయ్య (ఇండి): ఈ శాఖను మేలంకొల్పడం కుంభకర్ణుణ్ణి నిద్రనుండి మేల్కొల్పడంలాంటిది.

సిక్రేలియోన్

స్వతంత్ర రిపబ్లిక్‌గా ఏప్రిల్ 27 న అవతరణ

లండన్, మార్చి 28

బ్రిటిష్ వలసదేశమైన పశ్చిమ ఆఫ్రికాలోని సిక్రేలియోన్‌కు వచ్చే ఏప్రిల్ నెల 27 వ తేదీన స్వాతంత్ర్యమివ్వాలని బ్రిటిష్ కామన్స్ సభ నిన్న బిల్లును ఆమోదించింది.

బిల్లు ఎగువసభకు పంపబడింది.

జాతీయతా బాధ్యతలను సిక్రేలియోన్ ప్రజలు ధైర్యంతో స్వీకరించగలరని బ్రిటిష్ వలస దేశాల వ్యవహారాల మంత్రి ఇయాన్ మాక్లియోడ్ అన్నారు.

సిక్రేలియోన్ పెద్ద భాగ్యవంతుల దేశమేమీకాదనిమాక్లియోడ్ అన్నారు. ఆదేశం స్వాతంత్ర్యం పొందిన కొంతకాలం వరకూ బ్రిటన్ ఆర్థిక సహాయం చేస్తుందని కూడా ఆయన అన్నారు.

తరువాత కాంగ్రెస్ సభ్యులు



విజయవాడలో జరుగనున్న అ ఖి. కమ్యూనిస్టుపార్టీ మహాసభలకుగాను విజయవాడ గాంధీసిగరం, బావాజీపేట, సత్యనారాయణపురాలకు చెందిన కమ్యూనిస్టు వలంటీర్లు శిక్షణ పొందుతున్నారు.

రాజ్యసభ సమావేశం

అకస్మాత్తుగా రాష్ట్రపతిచే ఏర్పాటు; సభ్యులకు తంతి

న్యూఢిల్లీ, మార్చి 28

రాజ్యసభ మార్చి 27 న ఉదయం 11 గంటలకు సమావేశం కానున్నదని, ఈ విషయమై సభ్యులందరికీ నేటి రాత్రి తంతిద్వారా తెలియపర్చడమైనదనీ రాష్ట్రపతి ప్రకటించారు. ఈ నిర్ణయం నేడు తీసుకోబడింది. ఇంత తక్కువ వ్యవధితో రాజ్యసభను సమావేశపరచడం ఇదే మొదటిసారి. వచ్చే ఏడాది ఖరిస్సా బడ్జెట్‌ను అప్రాప్రియేషన్ బిల్లు ను ఈ నెలాఖరులోగా ఆమోదించవలసియున్నది. అందుచేతనే ఈ అత్యవసర సమావేశం పిలవవలసి వచ్చింది.

బెజవాడ మున్సిపాల్టీకి రు. 1 లక్ష కైంకర్యం

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ విశ్వేశ్వర్‌రావు ప్రశ్నకుసమాధానమిస్తూముఖ్యమంత్రిఒప్పుకోలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మార్చి 28

విజయవాడ మునిసిపాలిటీలో ఒక లక్షా తొమ్మిదివేల రూపాయల భంగపాటైన కైంకర్యం కాబడిందని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి సంజీవయ్య అంగీకరించారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వర్‌రావు ప్రశ్నకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రియై విధంగా అన్నారు.

రెవెన్యూశాఖలో 7152 రూపాయలు, విద్యుచ్ఛక్తిశాఖలో రు. 85618, ప్రజారోగ్యశాఖలో రు. 1826, దాపాలకు సంబంధించిన శాఖలో 15100 రూపాయలు కైంకర్యం కాబడ్డాయని కూడా ముఖ్యమంత్రి వివరించారు.

డిపార్ట్‌మెంటు ద్వారా కేసు దర్యాప్తు జరుగుతున్నది గనుక ఎవరి పైనా శేరాపణ చేయడానికి వీల్లేదని ముఖ్యమంత్రి అన్నారు. దర్యాప్తు ఇంకా పూర్తికాలేదు. అనుమానంవున్న వుద్యోగులను సస్పెండుచేసినట్లుకూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

17187 రూపాయలు న్యాయవాది శ్రీ యం. వి శివశర్మ, మరో న్యాయవాది శ్రీ కె. సత్యనారాయణ 918 రూపాయలు కైంకర్యం చేశారని వార్తలు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. వారిద్దరికద్దరి నుండి 14942 రూపాయలు రాబట్టడంకూడా జరిగిందని ఆయన అన్నారు.

విజయవాడ మునిసిపాలిటీ ప్రత్యేకాధికారి ఈ విషయాన్ని పోలీసులకు రిపోర్టుచేశారనీ, ఇద్దరు న్యాయవాదులు దుర్వ్యవహారంపై హైకోర్టులో ఫిర్యాదు చేశారని ముఖ్యమంత్రి అన్నారు.

విజయవాడలో 1,2 న.పై. లకరువు

విజయవాడ, మార్చి 28

విజయవాడలో ఒకటి, రెండు నయాపైసల నాణెములు దొరకక ప్రజలు చాలా యిబ్బంది పడుచున్నారు.

రూపాయికి తొంభై ఆరు నయాపైసలు చిల్లరయిస్తున్నట్లుగా తెలుస్తోంది.

స్థానిక స్టేటు బ్యాంక్ చిన్న నాణెములు తగినంతగా విడుదల చేయనట్లుగా తెలుస్తోంది.

బ్రిటిషు లేబరు పార్టీ కార్యదర్శి మోర్గాన్ ఫిలిప్స్ గుండెపోటు వచ్చి నందున ఆసుపత్రిలో చేర్చారు.

అణ్వాస్త్రపరీక్షలపై నిషేధం: ముందేజరగాలనినెహ్రూ

నిరస్త్రీకరణకు నిరాయుధీకరణ అవసరం

న్యూఢిల్లీ, మార్చి 28

నిరాయుధీకరణ జరగకముందే అణ్వాస్త్ర పరీక్షలపైన నిషేధం పెట్టడం చాల అవసరమని ప్రధాని నెహ్రూ నొక్కిచెప్పారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ నేడు సైద్ధాంతికంగా అస్త్రాలు తెలుస్తున్నది.

జాతివిరుద్ధ విధానం మార్చుకొన్నే సూచనలేమీ దక్షిణాఫ్రికా కనపరచలేదు గనుక కామన్వెల్త్‌నుండి ఆదేశం ఉపసంహరించుకోవలసి రావడం అనివార్యమైందని శ్రీ నెహ్రూ అన్నారు

తన విధానాన్ని మార్చుకోవడానికి బదులు ఆ విధానం వివిధ జాతులను ప్రత్యేకంగా అభివృద్ధిచేసే పథకమని ఆ దేశప్రధాని గర్వంగా చెప్పుకొన్నాడని శ్రీ నెహ్రూ అన్నారు. ఆ దేశంలోని పౌరులకు సమానమైన హక్కులను ఇవ్వడానికి ప్రభుత్వం నిరాకరించడమేగాక ఆక్కడ ఆఫ్రికా రాజ్యాలు తమ కార్యాలయాలు ఏర్పాటు చేసుకొనడానికికూడా సమానమైన సదుపాయాలు కల్పించనందువల్లనే ఆఫ్రికా రాజ్యాలు బాధపడ్డాయని శ్రీ నెహ్రూ చెప్పారు.

కామన్వెల్త్ చర్చలవివరాలు శ్రీ నెహ్రూ పూర్తిగా తెలియజేయలేదు. లేపు లోక్‌సభలో అందుపై నెహ్రూ ఒక ప్రకటన చేస్తారు.

సంపూర్ణ, సమగ్ర నిరాయుధీకరణపైన ప్రస్తుతం పూర్తి అంగీకార మున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

సంపూర్ణ నిరాయుధీకరణ అంచెలవారీగా మాత్రమే సాధ్యమౌతుందనీ, అది కంట్రోల్స్‌తో కూడి వుండాలనీ ఆయన తెలియజేశారు.

నిరాయుధీకరణ జరిగేముందు అణ్వాస్త్రాల పరీక్షలపై నిషేధం తప్పనిసరి అని శ్రీ నెహ్రూ నొక్కి చెప్పారు. త్వరలో జరుగనున్న జెనీవా సమావేశంలో అందుపై ఒప్పందం కుదరగల దని ఆశాభావం ఆయన వెలిబుచ్చారు. నిరాయుధీకరణకు అణ్వాస్త్ర పరీక్షల నిషేధం మంచి వాతావరణం కల్పించుతుందని నెహ్రూ అన్నారు.

కాంగోకు భారతదేశం పోరాట దళాలు పంపడాన్ని ఇతరదేశాలు మెచ్చుకొన్నాయని శ్రీ నెహ్రూ అన్నారు. ఆక్కడనుండి తమ సైన్యాలను ఉపసంహరించాలనుకొన్న దేశాలు కూడా పునరాలోచించేందుకు భారత దేశచర్య దోహదంచేసిందని ఆయన చెప్పారు.

కాంగోలో మొట్టమొదట జరగబల సింది ఆక్కడనుండి బెల్జియం సైనిక సిబ్బంది పూర్తిగా ఉపసంహరించబడడమేనని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు.

కాంగోలో గత వినాశకార్యకలాపాల్లో కొన్నింటిని భారతదేశం అంగీకరించక పోయినప్పటికీ ఇటీవల భద్రతాసంఘంచేసిన నిర్ణయం దృష్ట్యా కాంగోకు సైన్యాలు పంపించాలని భారతదేశం నిర్ణయించుకొన్నదని శ్రీ నెహ్రూ చెప్పారు. భారతదేశంతో సంప్రతించిన మీదటనే భద్రతాసంఘం నిర్ణయం జరగిందనికూడా ఆయన అన్నారు.

ఈ తీర్మానాన్ని ఆసియా-ఆఫ్రికా రాజ్యాలు, అమెరికా బలపరుస్తున్నాయని నెహ్రూ అన్నారు.

"బిరాస సైన్యాలను బలపరచడానికే భారతదేశంసైన్యాలనుపంపింది. కాంగోలో విరాస విఫలమైతే అంతర్యుద్ధం వస్తుంది. విదేశాలుకొన్ని కలిగించుకోంటాయి. ప్రపంచఘర్షణకు కాంగో పెద్దరంగస్థల మౌతుంది.

సాయుధ దళాలను పంపడం పెద్ద చర్య. మొత్తం సైన్యాన్ని అక్కడకు పంపడానికి రెండు మూడు వారాల కాలం పడుతుంది.

నిరాయుధీకరణ సమస్తసంప్రతింపుల్లో సైనా పాల్గొనవలసిన అంశం కామన్వెల్తు నిరాయుధీకరణ చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. కొన్ని దేశాలు నిరాయుధం చేసుకొంటే సైనా లాంటి పెద్దదేశం దాన్ని అనుసరించకపోతే నిరాయుధీకరణ పథకం అంతా తారుమారైపోతుందని కామన్వెల్తులో లేని దేశాలతోసహా అనేక దేశాలు భావిస్తున్నాయి. వివిధ నిరాయుధీకరణ సంఘాల చర్చల్లో సైనా పాల్గొనే అంశంపైకూడా కామన్వెల్తులో ప్రస్తావనకు వచ్చింది. సోవియట్ - అమెరికా దేశాల విదేశాంగ మంత్రులు వాషింగ్టన్‌లో చర్చలు జరుపుతున్నారు గనుకపై అంశంపై కామన్వెల్త్ ఎలాంటి నిర్ణయం అప్పుడు తీసుకోలేదు" అని శ్రీ నెహ్రూ అన్నారు.

అంతకుముందు హోంమంత్రి పంత్ మరణంపై మాట్లాడుతూ ఆయన మరణం దేశానికి తీరని నష్టమని శ్రీ నెహ్రూ అన్నారు.

అత్యంత ప్రమాదమైన రాజ్యాంగ సంక్షోభం

రాష్ట్రపతి అధికారాల అస్పష్టతవల్ల ఉత్పన్నం కాగలదని లోక్‌సభలో శ్రీ సాధనగుప్త హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 28

రాష్ట్రపతి అధికారాలకు సంబంధించి ఎలాంటి అస్పష్టత వున్నప్పటికీ అదొక తీవ్రమైన రాజ్యాంగ సంక్షోభానికి దారితీయగలదని లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సాధన గుప్త నేడు అన్నారు.

న్యాయశాఖమంత్రి ప్రవేశపెట్టిన పద్దుపై చర్చనుప్రారంభిస్తూ రాష్ట్రపతి అధికారాలను స్పష్టంగా నిర్వచించాలని శ్రీ సాధనగుప్త కోరారు. అధికారాలను నిర్వచించడంలో సుప్రీంకోర్టును సంప్రతించాలనికూడా శ్రీ గుప్త సూచించారు.

బ్రిటన్‌లోని సంప్రదాయంవలే మంత్రివర్గ సలహాను రాష్ట్రపతి ఎల్లప్పుడూ పాటించాలని భారతరాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించిందని శ్రీ గుప్త అన్నారు.

పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులను ప్రభుత్వ కార్యనిర్వహణ శాఖల్లో ఉద్యోగులుగా నియమించే పద్ధతి చాల ప్రమాదకరమైందని కాంగ్రెసుసభ్యుడుఆంతోనీ అన్నారు.

కొన్నిరాష్ట్రాల్లో ఆచరణలోముఖ్యమంత్రులే న్యాయమూర్తులకు నియమిస్తున్నారని కూడ ఆంతోనీ అన్నారు.

38 మంది కమ్యూనిస్టుల హత్య

దక్షిణ వియత్నాం ప్రభుత్వ సైనికుల ముష్కర చర్య

సైగాన్, మార్చి 28

దక్షిణ వియత్నాంలో 38 మంది కమ్యూనిస్టులను ప్రభుత్వ సైనికులు హత్యచేశారని సైగాన్ వార్తాపత్రిక నేడు ప్రకటించింది.

ఈ హత్య సైగాన్‌కు అరవైమైళ్ళ దూరంలో కిక్ హో వా రాష్ట్రంలో జరిగిందని పత్రిక వెల్లడించింది.

కృష్ణా, గోదావరినదీ జలాల వివాదం

పరిష్కారానికి కేంద్రప్రభుత్వం 'తగుచర్య' తీసుకుంటుందని కేంద్ర మంత్రి వెల్లడి

బొంబాయి, మార్చి 28

కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీ సమస్యపై మహారాష్ట్ర, ఆంధ్ర, మైసూర్ రాష్ట్రాలమధ్య రెండు సంవత్సరాలుగా వీర్పడి వున్న వివాద పరిష్కారానికి భారతప్రభుత్వం "తగినచర్య" తీసుకుంటుందని కేంద్ర జలవిద్యుత్‌శాఖామంత్రి శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రహీం నేడు యిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు. వివాదం త్వరలోనే సంతృప్తికరంగా పరిష్కారం కానున్నదన్న ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీ ఇబ్రహీం, కేంద్ర ఉపమంత్రి శ్రీ హఫీ, ఇరిగేషన్ శాఖ కార్యదర్శి శ్రీ సచ్‌దేవ్‌లతో నేటి ఉదయం ఢిల్లీ నుండి ఇక్కడికి వచ్చారు. వారు పైవిషయాలపై మహారాష్ట్ర ప్రభుత్వంతో సంభాషించారు. ముఖ్యమంత్రి శ్రీ చావన్‌ను అధికారభవనమైన 'సహ్యాద్రి' వద్ద జరిగిన ఈ చర్చల్లో మహారాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు కూడా పాల్గొన్నారు. చర్చల ఫలితాలపై బయట వేచివున్న పత్రికలవారితో మాట్లాడుతూ కేంద్రమంత్రి శ్రీ ఇబ్రహీం, తాను అయిదే అయిదు నిమిషాలుగల ప్రకటన వ్రాసుకు వచ్చానని, అంతకు మించి ఏ ఒక్క ప్రశ్నకూ తాను సమాధానం చెప్పడానికి సిద్ధంగాలేనని అన్నారు.

మంత్రి ప్రకటనలో యిలావుంది: "మేము, ముఖ్యమంత్రి, అవసరమైనతరి తర మంత్రులతోనూ, కొంతమంది ప్రతిపక్షపార్టీల ప్రముఖులతో మా చర్చలు జరిపాం. చర్చలు సంతృప్తికరంగా వున్నాయి. వివాదం త్వరలోనే పరిష్కారం కాగలదని ఆశిస్తున్నాను. భారత ప్రభుత్వం పరిష్కారానికి తగిన చర్య తీసుకోనున్నది."

నదీజలాలు సమానపాళాయిలో పంపిణీ జరగడానికి వీలుకల్పించే దిశలో ఆసక్తిగా వున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చావన్ నూత్రమేవైనా మీమద్య వుందా అని విలేకరులు ప్రశ్నించగా, ఈ దశలో ఆసక్తుస్యేలేదని మంత్రి జవాబిచ్చారు. ఆతరువాత విలేకరులు మీద పరిష్కారం కనుచూపుమేరలో నేవుందని మీరు భావిస్తున్నారాఅని ముఖ్యమంత్రి శ్రీ చావన్‌ను ప్రశ్నించగా, మంత్రులు శ్రీ ఇబ్రహీం, శ్రీ హఫీలు పరిష్కారం గూర్చి అంత ఆశాభావంతో వున్నప్పుడు తానూ తప్పకుండా అంతే ఆశాభావంలో వున్నట్లేనని శ్రీ చావన్ చెప్పారు.

నేటి చర్చలలో ప్రభుత్వ ప్రతినిధులూ, ప్రతిపక్ష నాయకులూ పాల్గొన్నప్పటికీ, వారక్కడ వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులుగా కాక, వారంతా ఒక్క మనిషిగా రాష్ట్రనిరంతరమూ ప్రాతినిధ్యం వహించారని శ్రీ చావన్ అన్నారు.

రెండు గంటలపాటు జరిగినచర్చల్లో శ్రీ చావన్‌కు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యింజనీర్లు తోడుగావున్నారు. చర్చల్లో పాల్గొన్న ప్రతిపక్షనాయకులు: శ్రీయుతులు వి.డి. దేశపాండే (కమ్యూ), ఎస్. ఎం. జోషీ (పి.ఎస్.పి), మాధవరావుపాటిల్ (వర్కర్స్ పార్టీ).

ఆల్జీరియా శాంతి సంప్రతింపులు విఫలం కావచ్చునని ప్రధాని అబ్బాస్

ట్యూనిస్, మార్చి 28

ఆల్జీరియా శాంతికొరకుజరిగే సంప్రతింపులు ఎక్కువకాలం పట్టవచ్చునని, విఫలంకూడ కావచ్చునని ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వప్రధాని ఫెర్హాత్ అబ్బాస్ నేడొక రేడియోప్రసంగంలో తెలియజేశారు.

సర్వసంపుర్ణ శాంతి కాలాలని కూడ అబ్బాస్ హెచ్చరించాడు.

ఫ్రాన్సుతో సంప్రతింపులు త్వరలో ప్రారంభం కానున్నాయని అబ్బాస్ అన్నారు.

ఎలాంటి మరతులు లేకుండా స్వయం నిర్ణయానికై దరఖాస్తు పెట్టుకొనే విషయంపై అధికారయుతంగా సంప్రతింపులు జరపాలనేదే గత జనవరి నెలనుండి చేసిన సంప్రతింపుల ఫలిత మని అబ్బాస్ అన్నారు.

ఫ్రాన్సు, ఆల్జీరియా ప్రజలమధ్య సంప్రతింపులు జరిగేటట్లు చేయడానికి ఏడు సంవత్సరాలు రక్తం,చెమట ధార పోయవలసి వచ్చిందని 1954 నవంబరు 1 వ తేదీ విప్లవాన్ని సాధించడానికి ఇంకా తదితర త్యాగాలుకూడా అవసర మని అబ్బాస్ అన్నారు.

వాయిదా తీర్మానం త్రోసివేత

హైదరాబాద్, మార్చి 28

కృష్ణానదిపై శ్రీశైలం జలవిద్యుత్ కర్మాగారానికీ, గోదావరిపై పోచంపాడు ప్రాజెక్టుకూ ఆంధ్రప్రభుత్వం చేసిన కేటాయింపును సూర్చి మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి చేసిన ప్రకటనపై సభవాయిదర్చ జరపాలని నేడు రాష్ట్ర శాసనసభలో ఒక సభ్యుడు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ శ్రీ కాళోత్సవరావు నిరాకరించారు.

వాయిదా తీర్మానాన్ని త్రోసిపుచ్చుతూ స్పీకర్, ఈ విషయమై ఇరిగేషన్ పద్దుపై చర్చజరిగినప్పుడు ప్రస్తావించుకోవచ్చునని చెప్పారు.

ప. జర్మనీనాణెం విలువ హెచ్చింపు వల్ల భారతదేశానికి ఆరుకోట్లు నష్టం

ప్రాథమికోపాధ్యాయుల కరువుభత్యం ఒరిస్సాలో రు. 5 నుండి రు. 27½ కు పెంపుదల

న్యూఢిల్లీ, మార్చి 28

పశ్చిమ జర్మనీ నాణెం మార్కు విలువను ఆదేశప్రభుత్వం హెచ్చించినందువల్ల పశ్చిమజర్మనీకి భారతదేశం ఆరుకోట్ల రూపాయలు అదనంగా చెల్లించవలసివుంటుందని లోక్‌సభలో పౌరవ్యయశాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడు వెల్లడించారు.

మార్కు విలువ హెచ్చించినందువల్ల భారతదేశ ఎగుమతులద్వారా వచ్చే లాభం పెద్దగా వుండబోదని కూడా శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

పశ్చిమ జర్మనీలో డ్రగ్గిరేటు తగ్గినట్లయితే అది భారతదేశానికి లాభదాయకంగా వుంటుందని మరికొన్ని ఉపప్రశ్నలకు సమాధానం చెబుతూ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ అన్నారు.

శ్రీ ఆర్. ఆర్ మొరార్కా ఇలా ప్రశ్నించారు.

"మార్క్ విలువ హెచ్చించినందువల్ల పశ్చిమ జర్మనీకి భారతదేశం ఆరుకోట్ల రూపాయలు అదనంగా చెల్లించవలసి వుంటుందని శ్రీ గోపాల రెడ్డి అన్నారు. కాని పశ్చిమజర్మనీ సహాయంచేస్తున్న దేశాలకు మార్క్ విలువ హెచ్చించినందువల్ల ఎలాంటి నష్టంరాబోదని ఆ దేశ ఆర్థికమంత్రి ఇటీవల ప్రకటించారు. మరలా అలాంటప్పుడు భారతదేశానికి పశ్చిమజర్మనీ నష్టపరిహార మిస్తుందా?"

శ్రీ దేశాయ్: ఆ విషయం ఇప్పుడు చెప్పడం కష్టం. అది సంప్రతింపుల మీద ఆధారపడి వుంటుంది.

మార్కు విలువ హెచ్చింపువల్ల ఉభయదేశాలమధ్య వ్యాపారం దెబ్బతింటుందా అన్న ప్రశ్నకు తాను అలా భావించడంలేదని శ్రీ గోపాలరెడ్డి సమాధానమిచ్చారు.

కాటంగాలో కాల్పులు

జాతీయ - విద్రోహ సేనల మధ్య

ఎలిజబెత్‌విల్లీ, మార్చి 28

కాటంగా రాష్ట్రం ఉత్తర భాగంలో కాటంగా సైనిక మూకలకు, కాంగో ఆసరవీరులు లుముంబా అనుకూల జాతీయ సైన్యాలకు మధ్య నిన్న కాల్పులు జరిగాయని విశ్వసనీయ అధికారులు నేడు తెలియజేశారు.

కాల్పులు పిమూనా అనే ప్రాంతంలో జరిగాయి. అయితే ఎంతమంది మరణించిందీ తెలియజేయలేదు.

పట్టణానికి ఒకవైపునకాటంగాసైనికులు, మరో వైపున లుముంబా సైనికులు వున్నారని విశ్వాస అధికారులు అన్నారు.

పట్టణంలోని నీటి సరఫరా కేంద్రాన్ని విరాసకు చెందిన సైనికులు స్వాధీనపర్చుకొన్నారు. బలూబా తెగల సైన్యాలు కూడా అక్కడ వున్నాయి.

కొన్నితుపాకీగుండ్లు సైనికులు నుంచి మరణించినట్లు తెలుస్తోంది.

విజయవాడ-బందరు రైల్వేలైను బ్రాడ్ గేజ్ పనిలో అపహరణ

నిర్మాణపనులకు కేటాయించిన సిమెంటు, చువ్వలు, సున్నంకంకర రాత్రులపూటదొంగతనంగా అమ్మకం

మచిలీపట్నం, మార్చి 28

విజయవాడ - బందరు రైల్వేలైనును బ్రాడ్‌గేజ్ (పెద్దలైను)గా మార్చే సందర్భంలో వంతెనలు, తూములను పున్నిర్మిస్తున్నారు. పని ప్రారంభించిన చోట్ల రైల్వేశాఖవారు తాత్కాలికంగా సిమ

రేడియో

ఆదివారం, మార్చి 26
ఈ 1883, చైత్ర 5

విజయవాడ

351.1 మీ [840 కి॥హె]

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, త్రివర్ణరాగం - దేశభక్తి గీతం; 6-40 భక్తిరంజని: దేవీస్తుతి (కాళిదాసు), 7-0 వా. వా, 7-15 'ఆకుపచ్చవాణి' సంస్కృత కార్యక్రమం; 7-30 త్యాగరాజ కృతి సమూహగానం; 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 పాలకొల్లి: చిన్నపిల్లల కార్యక్రమం, 9-0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం. 12-30 డి. పార్వతి 1-0 లలిత సంగీతం; 1-30 వాద్య బృందం; 1-50 తె. వా; 2-0 ప్రసార సమాప్తి.

సాయంత్రము: 5-0 స్థానిక ప్రకటనలు; 5-5 ప్రాం. వా, 6-15 గ్రామస్థులకు - గీతా కల్యాణం కథాకాలక్షేపం, 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు, 7-30 ఉభయ కుశలోపరి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 7-45 లలిత సంగీతం; 8-0 మాయాబజార్ గోవింద రాజులు-పిళ్ళై: వరియో, 9-0 ఆం.వా; 9-15 లలిత సంగీతం; 9-30 ఫ్లెక్సీ గండి రిలే; 9-45 బిస్మిల్లాఖాన్. కహానాయ్, 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ [740 కి॥హె]

ఉదయం: 6-30 సుప్రభాత, కార్యక్రమవివరణ; 6-40 భక్తిరంజని: (ధి.రి); 7-0 తె. వా; 7-15 విజయవాడ వలె; 7-30 ఎస్.బి. దేశపాండే: ఖయాల్; 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం. వా; 8-15 హిం. వా, 8-30 ఇండియన్ మార్చ్‌టూన్స్, 8-45 సుబద్ధసంగీత్; 8-45 పిల్లలకుపాటలు; 9-0 బచ్చోం కేలియే, 9-30 రైస్ ఖాన్: సితార్; 10-0 హిందూస్తానీ గాత్రసంగీతం; 11-0 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 12-30 చిత్రజ్యోత్; 1-0 రంగవల్లి - మణిమంజరి కదంబ కార్యక్రమం; 1-45 విశాఖ సంగీతం, 1-50 తె. వా; 2-0 ప్రాదేశికసంగీత; 2-10 ఉ. వా, 2-20 బాల వినోదం - పిల్లల కార్యక్రమం; 8-0 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం.వా; 6-15 'వసుధ వాణి' రామనాటకం - భూచిభూడి యజ్ఞనారాయణ (2 వ భాగం); 7-0 తె. వా; 7-15 కన్నడ శ్రోతలకు; 7-30 భక్తాచలం - రికార్డులతో మార్చిన రూపకం (హిందీ), 8-0 చిత్రసీమ; 8-30 రైస్‌ఖాన్. సితార్; 9-0 ఆం. వా; 9-15ఉ. వా; 9-30 మేటర్స్ ఆఫ్ మూమెంట్; 9-45 సుగమ సంగీత్; 10-0 హఫీజ్ అహమద్ ఖాన్: ఖయాల్; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

49.02 మీ [6120 కి॥హె]

ఉదయం: 6-30 హైదా. ఎ. వలె; 8-45 వరియెటిక్ యం కళం; 9-0 ప్రసార సమాప్తి.

60.12 మీ [4990 కి॥హె]

మధ్యాహ్నం: 12-30 హైదా. ఎ. వలె; 2-10 టి. చౌడయ్య వరియెటిక్: 2-20 హైదా. ఎ. వలె; 8-0 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 హైదా. ఎ. వలె; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 చిత్తూరు నభిబ్రహ్మణ్యపిళ్ళై; 8-0 హైదా. ఎ వలె; 9-15 డాగా ఎ.లక్ష్మణస్వామి మొదలియార్, 9-30 హైదా. ఎ. వలె; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

211.8 మీ [1420 కి॥హె]

ఉదయం: 6-55 మంగళగానం; 7-0 తె. వా; 7-15 సంగీత రుంజని, 7-30 మ. ఎ. వలె; 8-0 ఆం. వా; 8-15 వీణ: 9-15 ప్రసార సమాప్తి.

211.8 మీ [1420 కి॥హె]

మధ్యాహ్నం: 10-45 ఆటవిడుపు పిల్లల కార్యక్రమము; 11-30 కళారథం - మలయాళీయుల కార్యక్రమం; 12-0 హూబాళె కన్నడమున కార్యక్రమం; 12-30 'నూర్య కాంతి' (తిరుచ్చి రిలె); 1-0 వాద్య గోష్ఠి; 1-30 ఆం. వా; 1-40 కాలడిచిందు, 1-50 తె. వా; 2-0 మధుర గీతం; 2-10 'పాపాసులర్' పిల్లలకు (తిమి); 2-30 తిరుచ్చిరిలె; 4-0 ప్రసారసమాప్తి.

211.8 మీ [1420 కి॥హె]

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సుస్వీకరం; 5-50 స్థానిక ప్రకటనలు: వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-0 ఆం. వా; 6-5 మ. ఎ. వలె; 6-15 శ్రోత్రియ్రకము వివరణ [తమిళం], 6-20 కథంబం, 7-0 తె. వా, 7-15 వాద్య గోష్ఠి; 7-30 కథా కాలక్షేపం, 8-30 మ. ఎ. వలె; 9-0 ఆం. వా, 9-15 ప్రసంగం, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 పాశ్చాత్య సంగీతము; 10-30 ప్రసార సమాప్తి.

రాష్ట్రంలోని ఉపయోగకరమైన చిన్నతరహా, మధ్యరకపు నీటిపారుదల పథకాలన్నింటిపనీ మూడో ప్రణాళికాలంలో ప్రారంభించబడుతుందని కేరళ వ్యవసాయమంత్రి పాలన్ అన్నారు.

రిక్షాల సంఖ్యను తగ్గించే యత్నం

విరమించుకోవాలని ప్రభుత్వానికి గుంటూరు రిక్షా డ్రైవర్ల సంఘం విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 23

రిక్షాల సంఖ్యను తగ్గించడానికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తేనున్న చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ గుంటూరు పట్టణ రిక్షా డ్రైవర్ల సంఘం ప్రతిరు వాణిజ్యోత్సవ సభలో తీర్మానించారు.

ఈ చట్టాన్ని ఉపసంహరించే వరకు రిక్షాలపై వేలిస్తున్న డ్రైవర్లు యజమానులు, మోటారిక్కులు, పేటిబళ్ల సౌకర్యం పొందుతున్న ప్రజానీకం అంతా విస్తృతంగా ఆందోళనచేయాలని విజ్ఞప్తి చేశారు.

వార్షికోత్సవం ఈనెల 17 వ తేదీ బొంగరాల బీడులోని పొగాకు గోడౌనులో జరిగింది. అన్ని రిక్షా కేంద్రాలనుంచి 400 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ డి. మల్లికార్జునరావు (అడ్వొకేట్) గారు అధ్యక్షత వహించారు.

పట్టణ కార్మిక న్యాయకుఁ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ కనపర్తి సాయయ్యగారు యూనియన్ జెండాను ఎగురవేశారు.

సంఘ కార్యదర్శి శ్రీ ఆర్.వి.ఎల్. నరసింహారావుగారు గత మూడుమూపాలుగా పట్టణంలోని రిక్షా కార్మికులందరినీ సంఘటితపరచడానికి జరిగినకృషిని గురించి వివరించారు. ఈ కొలది కాలంలోనే సుమారు 1500 ల మందికిపైగా సంఘంలో చేర్పించినట్లు తెలిపారు.

విజయవాడ రిక్షా కార్మికసంఘ కార్యదర్శి శ్రీ బెల్లపు శ్రీరాములుగారు గత 8, 4 సంవత్సరాలుగా విజయవాడ రిక్షా కార్మికులు పొందించిన విజయాలను తెలియజేశారు.

పోలీసువారిలో కొందరు ప్రతిభ కాపీలకు పైఎంలేని రిక్షాకార్మికుల దిండ్లు తీసికొని గంటలతరబడి బాదుకలకు పోకుండా కార్మికులను నష్టపరచడం, దౌర్జన్యం చేయడం, లంచాలు తీసికోవడంవంటి చర్యలను ఈ సభవారు ఖండించారు.

గత 5, 6 మాసాలుగా కొందరు రిక్షా యజమానులు ఫుల్ బ్యాకేజి రిక్షాలను తయారు చేయించడంలో ఎక్కువ వ్యయప్రయాసలగు గురిఅయినప్పటికీ అద్దెలు పెంచకుండా స్థానిక కార్మికులయెడ సానుభూతితో ప్రవర్తించినందుకు ఈసభవారు తమ కృతజ్ఞత తెలిపారు.

పురపాలకసంఘంవారు పట్టణంలోని ముఖ్య ప్రదేశాలలో స్థానిక స్టాండింగులు ఏర్పరచి, చిన్న చిన్న పెద్దలను వేయించాలని విజ్ఞప్తిచేశారు.

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలయెడ జరుగుతున్న అశ్రద్ధను గమనించి లోపాలను సవరించడానికి తగిన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

మాతసంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ పి. మల్లికార్జునరావు (అడ్వొకేట్), ఉపాధ్యక్షులుగా శ్రీ వాలెంపల్ల నూకరాజు, షేక్ బాజీ, సహాయ కార్యదర్శులుగా శ్రీ కొల్లూరి నారాయణరెడ్డి, శ్రీ గూడూరి మోషే, శ్రీ బిచ్చలకురు జాన్, కోశాధికారిగా శ్రీ పీర్ల బాలగుర వయ్యాగార్లు సభలో ఎన్నుకోబడ్డారు.

సాయంత్రం 400 మంది ఊరేగింపు జరిగింది. "పోలీసు దౌర్జన్యం నశించాలి. అక్రమ కేసులు ఎత్తి వేయాలి. పెంచిన రిక్షా అద్దెలు తగ్గించాలి" అని నినాదాలిచ్చారు.

ఊరేగింపు అనంతరం గాంధీపార్కులోని స్వాతంత్ర్యసౌధంలో బహిరంగ సభ జరిగింది. శ్రీ బెల్లపు శ్రీరాములు గారు ఉపన్యసించారు. యూనియన్ కార్యదర్శి ఆర్. వి. యల్. నరసింహారావు తీర్మానాలను వివరించారు.

రేపల్లె రిక్షా కార్మికుల సమ్మె

రేపల్లె, మార్చి 22

రేపల్లె రిక్షాకార్మికులు ఆద్దెరేటు తగ్గింపుకోరుతూ రెండురోజుల నుండి సమ్మె చేస్తున్నారు.

పట్టణ రిక్షా కార్మికుల సమావేశం ఈ నెల 20 న జరిగింది. 100 మంది కార్మికులు హాజరయ్యారు. రిక్షా కార్మికుల సమస్యలపై పలువురు కార్మికులు ఉపన్యసించారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ గుంటేపల్లి సుబ్బయ్య, శ్రీ వెలగపోటి బలరామయ్యగార్లు ఉపన్యసిస్తూ రిక్షా కార్మికులకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.

పట్టణంలో రిక్షా స్టాండు నిర్మించాలని, రిక్షాకు పగటిపూట రు. 1-2-0, రాత్రికిరు 0-8-0 అద్దెవుండేటట్లుకృషి చేయాలని తీర్మానించారు.

ప్రమాదాలు జరిగినప్పుడు రిక్షాకు తగిలిన నష్టాన్ని రిక్షా డ్రైవరు చెల్లించాలనే పద్ధతిని వ్యతిరేకించాలని నిశ్చయించారు.

శ్రీ కొండా రామకోటేశ్వరరావు గారు కన్వీనరుగా పదకొండుమందితో ఒక కమిటీని ఎన్నుకొన్నారు.

ఏప్రియల్ చివరివారంలో రిక్షా కార్మికుల సభ జరపాలని తీర్మానించారు.

బజారు ధరలు

విజయవాడ, మార్చి 24

(మధ్యాహ్నం గం. 1 సరకు)

బంగారం

మేలిమి పాట్లా	148	0 0
తూగు	142	8 0
పవరను	96	8 0
బెండి: 100 తులములు	240	0 0
1 తులము	2	7 0

ధాన్యం (కొత్తవి)

24 సెంబరు	28	8 0
బంగారుపన్నాలు	27	8 0
అక్కుల్లు	25	12 0
తునుకు	,,	

బియ్యం (కొత్తవి)

24 సెంబరు	68	0 0
బంగారుపన్నాలు	65	0 0
అక్కుల్లు	59	0 0
తునుకు	,,	

అపరాలు

మినుములు (100 కి)	86	0 0
కందులు ,,	87/-	89 8 0
నల్లపెసలు[మాగాణి]	47	0 0
పచ్చపెసలు ,,	280	50 8 0
శనగలు (కేజాతి)	49/-	50 0 0
,, (పంజాబ్)		45 0 0
ధనియాలం కొత్తది (40కి)	87/-	40/-
ఉలవలు (100 కి)	88	8 0
ఆముదాలు (75 కి)	50	8 0
పంచదార(ఉయ్యూరు)	118	2 6
కొబ్బరిమూకెడబ్బా	42	8 0
వెల్లుల్లి మణుగు	4 12 0	5 12
బెల్లం	3 4 0	5 4 0
మిర్చి 10 కి(కొత్త)	18/-	21 0 0
నీరుల్లి (10కి) ,,	0 14 0	1 2 0
చింతపండు (10కి)	8/-	10 4 0
నువ్వులమూట ,,	80/-	81 0 0
వేరుశనగపప్పు 177 తె.		
జగ్గయ్యపేట (80కి.)	89	0 0
గోదాడి	89	0 0
వేరుశనగ మూట (10 కి)	25	12 0
కేక్ 160 మూటలు (70కి.)	25	6 0
కొబ్బరికాయలు 1000	229	0 0
సంచులు 100	170	8 0
డిమ్ ఫార్వర్డు	168	0 0
తవుడు 2 వ పట్టు	18	0 0
,, 3వ పట్టు	14	0 0

నెల్లూరుజిల్లాకు రసాయనిక ఎరువు ఈ ఏటికోటా ముందుగానే తెప్పించాలని విజ్ఞప్తి

నెల్లూరు, మార్చి 22

ఈ సంవత్సరం ముందుగానే నెల్లూరుజిల్లాకు రసాయనిక ఎరువులు పూర్తిగా వచ్చేట్లుచూసి కృషి చేయాలనీ, తోటులువేసే ప్రాంతానికి, కొండవాలు వేసే ప్రాంతానికి కొంటనే ఎరువులు పుష్కలంచెయ్యాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ దక్షిణ నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశం మార్చి 19 వ తేదీ నెల్లూరులో శ్రీ యం. కొండరయ్యగారి అధ్యక్షతను జరిగింది.

చెరువు తోట్ల సాగువలన చెరువు క్రింది సాగుదార్లకు నష్టం కలుగుతుందనీ, చెరువు సాగుదార్లను తొలగించాలనీ ప్రభుత్వంచేసిన నిర్ణయానికి ఈ సభవారు తమ ఆసమ్మతి తెలిపారు.

జమాబంది సమయంలో రైతు సంఘం కార్యకర్తలు, ఇప్పటినుండే బంజరు సాగుదార్లను సమీకరించి, తగిన ఆందోళనచేసి పెనాల్టీలు తొలగించడానికి తీవ్ర కృషిచెయ్యాలని కోరారు.

ఇప్పటికి వ్రాసిన 4500 సభ్యత్వ మొనుబట్టి 28వ్రాసిన ప్రతినిధులను ప్రదేశ రైతు మహాసభకు ఎన్నుకొన్నారు.

ఆసిఫాబాద్-సమితి పంతుళ్ళ దుస్థితి

చెల్లంపల్లి, మార్చి 20

ఆసిఫాబాదు సమితి ఉపాధ్యాయుల కొత్తస్కేళ్ళ బాపతు ఇప్పటికీ వసూలుచెయ్యలేదు. సంవత్సరానికి ఒకసారి ఉపాధ్యాయులకు పండుగఅప్పయివ్వాలని ప్రభుత్వ ఆదేశంఉన్నా దీనిని సమితివారు గత సంవత్సరం పూర్తిగా త్రోసిపేశారు. ఈ సంవత్సరంహూడా బడ్జెట్ లేదంటూ సమితి అప్పు మంజూరు చేయలేదని తెలిపింది.

ఈ జిల్లాలో అన్ని సమితులు కొత్త స్కేళ్ళ బాపతు బకాయిలు మంజూరు చేస్తే ఆసిఫాబాదు సమితికిమాత్రం ఆబజ్జెట్ రాలేదని తిప్పబడుతున్నది. ఉపాధ్యాయులు పంపిన బకాయి బిల్లులు నాలుగునెలలనుండి ఆఫీసులోనే పడివున్నాయి.

పాఠశాలల వార్షికోత్సవాలు

పెద్దపసుపుల, మార్చి 22

పెద్దపసుపుల హైస్కూలు వార్షికోత్సవం ఇటీవల జరిగింది విద్యార్థులు చాలామంది ఆటలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి మేజిస్ట్రేటు అధ్యక్షత వహించారు. డాక్టర్ శివారెడ్డిగారు బహుమతులు ఇచ్చారు. ఆదే సందర్భంలో కవులు శ్రీ కాండూరివారికీ, శ్రీ వై. పి. వి. రెడ్డిగార్లకూ సన్మానం జరిగింది.

రాత్రికి హైస్కూలు విద్యార్థుల "ఇన్‌స్పెక్టర్ జనరల్" అనే నాటకాన్ని ప్రదర్శించారు.

ఈ సందర్భంలో బ్లూకు సమితి వారిచే ప్రభుత్వ వార్తాచిత్రంకూడా చూపబడింది. (వి. వి.)

నర్సరావుపేట హైస్కూలు వార్షికోత్సవం

నర్సరావుపేట, మార్చి 20

నెల్లూరు జిల్లా నర్సరావుపేట శ్రీ వెంకటాంబ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ వార్షికోత్సవం మార్చి 10న జిల్లా కలెక్టరు శ్రీ జి. వి. రామకృష్ణగారి అధ్యక్షతను జరిగింది. వరిగుంటపాడు ప్రాంతపు అగ్రకులాలు, జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం, ఉదయగిరి పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ టి. వి. చలమారెడ్డి ప్రభృతులు హాజరయ్యారు.

హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ నాగేశం స్వాగతం చెప్పగా, విద్యార్థి సంఘ కార్యదర్శి సంవత్సరపు సాంస్కృతిక క్రీడాకార్యకలాపాలను వివరిస్తూ నివేదిక చదివారు.

జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం వివిధ పోటీలలో బహుమతి పొందిన విద్యార్థినీ - విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. ఆ పిదప సంతరం వినోద కార్యక్రమం జరిగింది.

పోలకంపాడు పాఠశాల ప్రారంభోత్సవం

పోలకంపాడు, మార్చి 20

గుంటూరు తాలూకా పోలకంపాడు గ్రామస్థులచే నిర్మించబడిన ప్రాథమిక పాఠశాలకు మంగళగిరి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కాసు మంచి వెంకటసుబ్బయ్య చౌదరిగారు 12 వ సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ గోపనాతి సూర్యనారాయణగారధ్యక్షత వహించారు.

తాజేపల్లి పంచాయతీ సభ్యుడు శ్రీ ఎ. పోలీసుగారు మాట్లాడుతూ, పాఠశాల నిమిత్తం పంచాయతీలో తీర్మానం చేసినట్లు తెలిపారు.

పాఠశాల భవ్యబిల్డింగ్ నిమిత్తం శ్రీ నాదెళ్ళగారు 10 పుట్లు ఇస్తూనూ, రు 500 లు ప్రారంభం చేశారు.

తాడేపల్లి పంచాయతీ సభ్యుడు శ్రీ లాడగల శరభయ్యగారు వడ్డన సమర్పణ చేశారు.

పెదమద్దాలిలో మంచినీటి వసతి

పెదమద్దాలి, మార్చి 18

కృష్ణాజిల్లా పెదకుద్దాలిలో రు 20 వేలతో మంచినీటి వసతి మార్చి నెలాఖరుకు కొళాయిపబడుతుంది.

దీనికి జిల్లా పరిషత్తు ఈ మొత్తం ఫండునుండి రు 10,000 లు రానా, ప్రజలు విరాళములుగా రు 8,884, పంచాయతీ వాటా రు. 6,666 లు భరించారు.

1958 - 54 సంవత్సరాల పన్నుల బాకీలూ, 1960-61 పన్నులూ మొదలైనవి గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ మిక్కిలినేని భాస్కరరావు, కార్యనిర్వహణాధికారి శ్రీ వై. వెంకయ్యగారి పర్యవేక్షణలో కృష్ణాజిల్లా మార్చి 15కు నూరుశాతం వసూలైనవి.

శ్రీబ్రహ్మయ్యస్మారకసభ

నర్సారావుపేట, మార్చి 20

నర్సారావుపేట తాలూకా యడ్లపాడులో అమరజీవి శ్రీ బ్రహ్మయ్య స్మారకసభ మొన్న జరిగింది. శ్రీ బ్రహ్మయ్య గారు 1954 మార్చి 18 వ గ్రామంలోని మఠాన్ని దుష్టశక్తిపోట్లనుసరి అశుభులుబారాడు.

పాయంత్రం అరుణ పతాకాలతో బ్రహ్మయ్య సమాధిభవ్యకు ఊరేగింపు వెళ్ళింది. అక్కడ ప్రాంతీయ కమ్యూనిస్టుసీనియర్ కార్యకర్త శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లుగారు అరుణపతాకాన్ని ప్రతిష్ఠించారు. తర్వాత పప్పు, బెల్లాలం పంచాయ. రాత్రి 9 గంటలకు శ్రీ నోనుగుంట్ల వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఈ సభలో నాదెండ్ల పంచాయతీసమితి సభ్యులు శ్రీ కిరణం రంగారావు, జిల్లాకమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ పంగులూరి కోటేశ్వరరావు, చిలకలూరిపేట ప్రగతిశీల కార్మిక సంఘ నాయకులు శ్రీ అంబటి ఆంజనేయులు, శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లు గార్లు మాట్లాడారు. అనంతరం గణపతరం ప్రజానాట్యమండలివారిచే 'లంకెల బిందెలు' నాటకం ప్రదర్శించబడింది.

సివిల్ కోర్టుల అధికారం ట్రిబ్యునల్స్‌కు దఖలుపర్చరాదు

పశ్చిమ గోదావరిజిల్లా న్యాయవాదుల మహాసభ తీర్మానం

ఏలూరు, మార్చి 21

సివిల్ కోర్టుల అధికారాన్ని ట్రిబ్యునల్సుకు, ఎగ్జిక్యూటివ్‌కు దఖలుపరుస్తున్న ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, ఆవిధానం రాజ్యాంగవిరుద్ధమనీ, న్యాయవ్యవస్థకు ప్రమాదకరమనీ ఏలూరులో జరిగిన పశ్చిమగోదావరిజిల్లా న్యాయవాదుల మహాసభ అభిప్రాయపడింది.

సివిల్ కోర్టులు

కమ్యూనిస్టుపార్టీ నిధి

మోటూరు బ్లాకులో రు 7000 వసూలు

పెదపాలపర్రు, మార్చి 21

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా మోటూరు బ్లాకులో కమ్యూనిస్టు పార్టీ నిధి కింద రు 9,000 లు వాగ్దానాలు వచ్చాయి ఇందులో రు 7,000 లు వసూలైనాయి

పెదపాలపర్రు గ్రామంలో ఈ నెల 18 వ తేదీ రాత్రి జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చండ్రరాజేశ్వరరావు గారికి రు. 5000 లు సమర్పించారు. (గతంలో రెండు సభలలో రు. 2,000 లు శ్రీ రాజేశ్వరరావు గారికి సమర్పించబడింది. వీటితో కలిపి రు. 7000 లు) సభకు బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు అధ్యక్షత వహించారు.

గ్రామాలవారీగా పార్టీ నిధి వసూళ్ళ వివరాలు. చౌటపల్లి రు. 1200, పెద పాలపర్రు రు 950, అంగలూరు రు. 250, నూజెళ్ళ రు. 200, బొమ్ములూరు రు. 150, దింటకుర్రు రు 85, కొండపాడు రు. 600, మోటూరు రు. 50, కల్వపూడి రు 60, రామకుర పురం రు70, రెడ్డిపూడి రు40,కోడూరు రు. 870, గుజ్జనపూడి రు. 300, వెన్నపూడి రు. 80, తుమ్మలపల్లి రు 100, పెదవిగ్వాడ రు 25, ఆకిరాల రు 18, దండిగానపూడి రు 50, తమిరిశ కొండవసారి రు 130, మోగల్రు రు 20, పెదలింగాల రు 50, అనుమలపూడి రు 50. మొత్తం రెండు వేలు రూపాయలు ఈ సభలో సమర్పించబడినాయి.

శ్రీ కడియాల గోపాలరావు, శ్రీ చంద్ర రాజేశ్వరరావుగార్లు ఈ సభలో ఉపన్యసించారు.

అనంతరం కాజవళంవారిచే బుర్ర కథ చెప్పబడింది

పచ్చల తాడిపర్రు బ్లాక్‌లో రు. 1855 లు వసూలు

భాపట్ల, మార్చి 21

గుంటూరుజిల్లా భాపట్ల తాలూకా పచ్చలతాడిపర్రు బ్లాక్‌లో కమ్యూనిస్టు పార్టీ నిధి కింద సేకరించిన రు. 1855 లను నిన్న మొన్నటి సభలో రాష్ట్ర కైతు వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ పండూ ప్రసాదరావుగారికి సమర్పించారు. సభకు శ్రీ అహ్మద్ షేక్ భాషా అధ్యక్షత వహించారు.

వివిధ గ్రామాలలో వాగ్దానాలు-వసూళ్ళ వివరాలు: తాడిపర్రు వాగ్దానం రు600 లు వసూలు 280, జూలూడి రు500 లు వసూలు 350, మాచవరం రు 600 లు వసూలు 121, మున్నలంక రు 150 లు వసూలు 116, బోడిపాలెం రు 180 లు వసూలు 122, తెలగాయపాలెం రు 160 లు వసూలు 188, కరికిపాడు రు 65 లు వసూలు 10, కాకుమాను రు200 వసూలు 188, కొత్తపాలెం రు 50 లు వసూలు 87, బ్రాహ్మణకోడూరు రు85 వసూలు25, మొన్నను రు 620 వసూలు 516 పాండ్రపాడు రు50(-),కొండపాటూరు రు20 వసూలు 7 మొత్తం వాగ్దానాలు 3170, వసూలు రు 1855.

బ్లాక్ సెక్రటేరియట్ సభ్యులు శ్రీ వీరవల్లి కృష్ణమూర్తిగారు మాట్లాడుతూ మిగతా వాగ్దానాలు కూడా వెంటనే వసూలుచేసి పంపాలని విజ్ఞప్తి చేశారు.

బాపట్ల బ్లాకులో రు. 2772 వసూళ్లు

భాపట్ల, మార్చి 21

బాపట్ల బ్లాక్‌లో కమ్యూనిస్టు పార్టీ నిధికింద వసూలైన రు. 2772-50 లకు ఈ నెల 18 వ తేదీ రాత్రి నర్సాయపాలెంలో జరిగిన బహిరంగ సభలో భారతకమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ మోకినేని బసవపున్నయ్యగారికి సమర్పించారు. బ్లాక్ కమిటీ కార్యదర్శి శ్రీ మెట్లా వెంకటసుబ్బారావుగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ బసవపున్నయ్యగారు తమ ప్రసంగంలో ప్రజా వ్యతిరేక మాలను గురించి,వానినడిపేందుకుకమ్యూనిస్టు పార్టీ నాయకత్వ అవసరాన్ని గురించి సోక్కి చెప్పారు.

తదుపరి న్యాయవాది శ్రీవడ్డెమూడి సీతారామారావుగారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనడానికి పటిష్టమైన ప్రతిఘటన అవసరాన్ని, అందులోనూ కమ్యూనిస్టు పార్టీని బలపర్చవలసిన ఆవశ్యకతను వివరించారు

గ్రామ పంచాయితీ మాజీ అధ్యక్షులు శ్రీ అనుమోలు వెంకటాద్రిగారు గ్రామ పురస్కారం చేసి ఉపన్యసించారు. తదుపరి బ్లాక్ కార్యదర్శి శ్రీ వెంకట సుబ్బారావుగారు పార్టీ నిధికోసం విజ్ఞప్తిచేశారు. విశాలాంధ్ర దినపత్రిక ఆభివందనాలు తెలిపారు. గ్రామకమిటీ తరపున శ్రీ మాస్కూ అభివందనములతో సభ సమాప్తమైంది.

బహిరంగసభకు ముందు పూలతోరణం పురికి పతాక ప్రతిష్ఠాపన చేశారు.

కమ్యూనిస్టుపార్టీ నిధిక్రింద ఇప్పటికి వచ్చిన వాగ్దానాలు,వసూలు వివరాలు: నర్సాయపాలెం వాగ్దానం 3,100, వసూలు 2,100 కంకటపాలెం 950, 400 ముదుకొండపాడు 100, 72-8-0 బొప్పట్ల 550 200.

మొత్తం వాగ్దానాలు రు 4,700 వసూలు 2772-8-0.

నర్సాపురం బ్లాక్‌లో రు. 745

పాలకొల్లు, మార్చి 22

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం బ్లాకులో కమ్యూనిస్టుపార్టీ నిధిక్రింద రు. 2046 వాగ్దానాలు వచ్చాయి. ఇందులో రు 745 లు వసూలైంది.

ఈ సందర్భంగా ఎలమంచిలి గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ బహిరంగసభ జరిగింది. సభకు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అల్లూరి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. ఈ సభలో భారత కమ్యూనిస్టు నాయకులు శ్రీ మోకినేని బసవపున్నయ్యగారు ప్రస్తుత జాతీయ - అంతర్జాతీయ రాజకీయాలను పరిశీలించారు. ప్రస్తుత ఆంధ్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విమర్శించారు. శ్రీ అల్లూరి సత్యనారాయణగారు విశాలాంధ్రనిధి, పార్టీ సభ్యత్వం గురించి మాట్లాడారు.

బ్లాకు పార్టీ కార్యదర్శి శ్రీ రుద్రరాజు సత్యనారాయణరాజుగారు బ్లాకులో పార్టీ నిధి వసూళ్ళను పరిశీలించారు.

చించినాడ గ్రామంలో మొత్తం రు 1116 లు వసూలు చేయాలని పట్టుదలగా కార్యకర్తలు తిరిగారు రు. 400 లొక్కరు, రు. 716 వాగ్దానాలు మొత్తం రు 1116, యలచంచిలిలో 270 లొక్కరు, సభలో రు. 500లు వాగ్దానం వచ్చాయి.

తోటాడలో రు. 85 లు వాగ్దానాలు వచ్చాయి. నేరేడిపల్లిలో రు. 25 లు లొక్కరు, రు. 50 లు వాగ్దానాలు వచ్చాయి. తిరగాలపల్లి శ్రీ చిలుకూరి సుబ్బారావుగారు రు. 50 లు లొక్కరు యిచ్చారు. మొత్తంబ్లాకులో రు.2046 వాగ్దానాలు వచ్చాయి. ఇందులో లొక్కరు రు. 745 లు వచ్చింది. ఈ మొత్తాన్ని బహిరంగసభలో శ్రీ బసవపున్నయ్యగారికి సమర్పించారు.

సభానంతరం నర్సాపురం బాలికల దళంవారు "భూస్వామ్య" బుర్రకథ చెప్పారు.

దక్షిణ నెల్లూరుజిల్లాలో రు 553 వాగ్దానం

కావలి, మార్చి 21

దక్షిణ నెల్లూరు జిల్లా చౌదరి పాలెంలో రు 898 లు, బుడంగుంటలో రు. 155 లు కమ్యూనిస్టు పార్టీ నిధికి వాగ్దానాలు వచ్చాయి.

దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ బస్వాకేశవరెడ్డి కంకరయ్య ఎం. ఎల్. ఎ, కావలి బ్లాకు పార్టీ కార్యదర్శి శ్రీ పి. ఫి. సుబ్బారావు, బ్లాకు కమిటీ సభ్యుడు శ్రీ మద్దినేని వెంకటరమణ ఒక్కొ య్యగార్లు నిధి వసూళ్ళలో పాల్గొన్నారు.

అల్లూరు నాన్ బ్లాక్‌లో రు.200లు

తలుపుంది, మార్చి 21

నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా అల్లూరు నాన్‌బ్లాకు కమ్యూనిస్టుకమిటీ తీసుకున్న కార్యక్రమం ప్రకారం మార్చి 13, 14 తేదీలలో జిల్లాకమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ లిఖింకరయ్య, బ్లాకుకమిటీ కార్యదర్శి శ్రీ జొన్నకోటయ్య, శ్రీ ఏలూరు దశరథ రామయ్య, శ్రీ సుంకర చెన్నయ్య, శ్రీ డి. శేషయ్య, శ్రీ రావి ఆగశేషయ్యగార్లు దళంగా బయలుదేరి అల్లూరు, గోసులపల్లి పురిణి, ఇందుపూరుగ్రామాల్లో నిధి వసూలుచేశారు ఈ గ్రామాల్లో యీ క్రింది విధంగా వాగ్దానాలు-వసూళ్ళు వచ్చినవి.

అల్లూరు : రు. 290, రు. 81 లు, పశ్చిమ గోసులపల్లి : రు. 210 లు, రు. 98 లు, పురిణి : రు. 75 లు, రు. 15 లు, ఇందుపూరు : రు. 25లు, రు. 25లు. మొత్తం వాగ్దానం రు 600 లు, వసూళ్లు రు. 214లు.

నామకరణోత్సవ కానుక

అంగలూరు, మార్చి 18

కృష్ణాజిల్లా అంగలూరు వాస్తవ్యులు శ్రీమతి నర్రా సక్కుబాయి, శ్రీ శేషగిరికావుగార్లు తమకుమారుని నామకరణోత్సవ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీకిరు 20 లు విరాళంగా ఇచ్చారు గ్రామకమ్యూనిస్టుశాఖ కార్యదర్శి శ్రీ కొడాలి ఉమామహేశ్వరరావుగారు ఆ బాలునికి అన్నప్రాసనం గావించి 'విశ్వకుమార్' అని నామకరణం చేశారు.

కమ్యూనిస్టుపార్టీకి భూరి విరాళాలు

తణుకు, మార్చి 28

ఆంధ్ర శాసనమండలిలో స్వతంత్ర సభ్యులు, పశ్చిమ గోదావరిజిల్లా తణుకు వాస్తవ్యులు శ్రీ చిట్టూరి సుబ్బారావు చౌదరిగారు కమ్యూనిస్టుపార్టీనిధికి వెయ్యిన్నూట పదహార్లు విరాళం ఇచ్చారు.

తణుకు తాలూకాకు చెందిన మరొక పార్టీ అభిమాని జాతీయవాది - కమ్యూనిస్టుపార్టీ నిధికి వెయ్యిన్నూటపదహార్లు విరాళంగా ఇచ్చారు

ఎంప్లాయిమెంటు చట్టాన్ని పాటించని సంస్థలు

విశాఖపట్నం, మార్చి 17

రాష్ట్రంలోనున్న వివిధ ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజీలకు ఆయా ప్రాంతాల్లో వున్న ప్రతి సంస్థా తనవద్దనున్న ఖాళీల సంఖ్యను తెల్పుతూ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీ (ఖాళీల తప్పనిసరి ప్రకటన) చట్టం [1959] దాని ననుసరించి 1960 లో రూపొందిన నిబంధనలూ నిర్దేశిస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వ కైశ్వేళాఖవారిచే నిర్వహించబడే డి. బి. కె. (దండకారణ్య-భోలంగిర్ - కిరిబురు) రైల్వే ప్రాజెక్టు, ఆంధ్ర విశ్వవిద్యాలయం, నెల్లిచుర్లజూట్ మిల్లు, కాట్లేరు నూకాలమ్మ కర్మాగారం, విశాఖ పోర్టులోని డ్రైడాక్‌ని మరింత లోతు - పెడల్లు చేసేందుకై కంట్రాక్టు పనిచేస్తున్న డ్రెజ్ల్ ఆర్టిస్ట్ కంపెనీ - సంస్థలవారూ యీ చట్టాన్ని పాటించడంలేదని తెలియవచ్చింది. కొన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వంవద్ద పనిచేసే సంస్థలు, పైప్‌లైన్ కంట్రాక్టు రంగంలోని పెద్ద కంపెనీలు ప్రవర్తనచట్టం అనులుజరుగుతోన్న తీరు' ను తెల్పుతోంది. అతిక్రమణ దారుల్ని ఆదుపులోపెట్టే, దారికితీసుకురావడానికై చట్టంలోనూ, నిబంధనల్లోనూ వున్న చర్యల్ని తీసుకోడానికి ప్రభుత్వ కార్మికశాఖయొక్క "పెద్దదిక్కు" దనపు వైఖరి ఉద్దుతోన్నట్లు తెలుస్తోంది. (వి. వి.)

రాజమండ్రిలో రు.4000 లవసూలు

రాజమండ్రి, మార్చి 21

రాజమండ్రిలో కమ్యూనిస్టు పార్టీనిధికి ఇంతపరకు రు 4000లు వసూలైంది

జట్టకార్మిక సంఘం రు 558/- లు, లో-ఆపరేటివ్ అల్యూమినియం కంపెనీ కార్మికులు, స్టాఫ్ కిలకిరూ 266/- లు, బండ్లకార్మికసంఘం రూ 180/- లు, ఇత్తడికార్మికసంఘం రూ 116/- లు సమర్పించారు.

ఇదికాక పట్టణంలోని కలపవ్యాపారులు, డాక్టర్లు, లాయర్లు, ఇతర ఆసక్తిపరుల వ్యాపారులు తమ సానుభూతిని వ్యక్తించేస్తూ పెద్ద మొత్తాలుగా విరాళాలు ఇస్తున్నారు.

కేంద్ర దళంగా శ్రీయుతులు తిమ్మారెడ్డి సత్యనారాయణ, పెదపాటి వెంకట్రావు, జి.యస్. బాలాజీదాసు, చిట్టూరి ప్రభాకర ఛాదరి, ఎ.వి. రమణయ్య, ఎ సుందరరావు, ఏలూరి సూర్యారావు,పడాల రామారావుగార్లు పట్టణంలోని ఆసక్తిపరులను, ప్రముఖ వ్యాపారులను కలిసికొని వారి 4 వేల రూపాయల వరకు వసూలుచేశారు. వివిధ వార్డులలోని పార్టీ కార్యకర్తలు కోటాలు తీసికొని వసూళ్ళ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నారు.

నాయకుల పర్యటన

నిధి వసూళ్ల నిమిత్తం. తూ. గో జిల్లా రాజమండ్రిపురం తాలూకాలోని తాళ్లపూడి, మండపేట, ఏడిద, కాలేటూరు,కపిలేశ్వరపురం, పొలమూరు, అమలాపురం, పసలపూడి, అనపర్తి, గ్రామాలలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు, శ్రీ తిమ్మారెడ్డి సత్యనారాయణ, పెదపాటి వెంకట్రావు, డాక్టర్ చెలికాని శేషారావుగార్లు ఈనెల 27, 28 తేదీలలో పర్యటిస్తారు. (వి.వి.)

ఏలూరు తాలూకాలో రు 3300 వసూలు

శ్రీసుందరయ్యగారి పర్యటన

ఏలూరు, మార్చి 22

ఏలూరు తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ నిధిక్రింద రు 6158 లు వాగ్దానాలు రాగా రు 3315 లు నగదు వసూలైంది.

కమ్యూనిస్టుపార్టీ నిధి వసూళ్ళ కార్యక్రమం సందర్భంలో శ్రీ సుందరయ్యగారు ఏలూరు తాలూకాలో పర్యటించారు. కొవ్వలి, పాలకూడేరు, దెందులూరు,పెదపాడు, కొత్తూరు గ్రామాలను చూచారు. శ్రీ సుందరయ్యగారితో శ్రీ సెక్కల పూడి రామారావు, శ్రీ గారపాటి సత్యనారాయణ, శ్రీ అన్నే వెంకటేశ్వరరావు, శ్రీ నేతల పోతరాజుగార్లు పర్యటించారు. ఆయా చోట్ల జరిగిన పార్టీ సభ్యుల సమావేశాలలోనూ- బహిరంగసభలలోనూ శ్రీ సుందరయ్యగారు ప్రసంగించారు

గ్రామాలవారీగా వాగ్దానాలు-వసూళ్లు యిలా వున్నవి:

పాలకూడేరు 100-100, కొవ్వలి 785-847, దెందులూరు 748-478, పోతునూరు 1400-850, కొత్తూరు 200-125 పిప్పకడియం 510-275, పెదపాడు 1286-719, పసంతవాడ 250-125, సత్రంపాడు 175-116, రాజుపేట 50-50, నాయుడుగూడెం659-185 మొత్తం రు. 6158-3315 లు.

కొవ్వలి బహిరంగసభకు శ్రీ నీలం నాగేశ్వరరావు, దెందులూరులో జరిగిన పార్టీసభ్యుల సమావేశానికి శ్రీ పెంట వెంకన్న, పెదపాడు బహిరంగ సభకు శ్రీ అక్కినేని సుబ్బారావుగార్లు అధ్యక్షత వహించారు.

భట్టిప్రోలులో రు 2350 సమర్పణ

శ్రీ సుందరయ్యగార్ల ప్రసంగం

భట్టిప్రోలు, మార్చి 22

గుంటూరుజిల్లా భట్టిప్రోలు బ్లాకులో ఇంతవరకు రు 3500 లు వాగ్దానం రాగా రు 2350 లు నగదు వసూలైంది. దీనిని ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. సుందరయ్యగారికి సమర్పించారు.

శ్రీపి.లక్ష్మణరావుగారుబ్లాకులోని గ్రామాలలో కమ్యూనిస్టుపార్టీ నిధికి వచ్చిన వాగ్దానాలు, వసూళ్లు ఈ క్రింది విధంగా వున్నాయని ప్రకటించారు.

గూడెవల్లి రు. 780, రు. 500, కవసాల రు 250, రు. 225; భట్టిప్రోలు 550, 325, వెల్లటూరు 820, 500; పెదపులిపర్రు 850, 700; పల్లెకోన 310, 100, మొత్తం రు. 5500 2850.

మరో 500 వాగ్దానాలు రాగల వని మొత్తం 4000/- వసూలు చేయగలరని కార్యకర్తలు వుత్సాహంతో వున్నారు.

ఈ సందర్భంగా మార్చి 22వ రాత్రి భట్టిప్రోలులో గొప్ప బహిరంగసభ జరిగింది. సభకు పట్టణకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీరియాజుద్దీన్ అధ్యక్షత వహించారు. శ్రీసుందరయ్యగారు ఉపన్యసించారు. సభకు సుమారు 4000 మంది ప్రజలువచ్చారు. శ్రీసుందరయ్యగారు నేటి రాజకీయ పరిస్థితులపై ఉపన్యసించారు.

రెండు పంచవర్ష ప్రణాళికలు మునిసినా కూడా బీదల, మధ్యతరగతుల పరిస్థితులు మెరుగవటంపోయి, మరింత క్రుంగిపోతుండటాన్ని, నిరుద్యోగం మరింత హెచ్చివటాన్ని అనేక ఉదాహరణలతో లెక్కలతో ఆయన వివరించారు. రెండు ప్రణాళికలకూ కలిపి 10 వేల కోట్లు, సాధారణ పరిపాలనకు 7, లేక 8, వేల కోట్లు కలిపి సుమారు 18వేల కోట్ల రూపాయలు ఖర్చు అయినా కూడా ఆట్టడుగున వున్నవాని బ్రతుకు మరీ దుర్భరమయిందని ఎత్తి చూపారు. పన్నులభారం బాగా పెరిగిందన్నారు. కాగా ఆదే సమయంలో భూస్వాముల, పెద్ద పెద్ద పరిశ్రమాధిపతుల, కోటీశ్వరుల లాభాలు, ఆదాయాలు బాగా పెరిగాయని ఉదహరించారు.

ఈ 15 సంవత్సరాలలోనూ కాంగ్రెసు ఏమీ చేయలేదా అన్న దానిని ప్రస్తావించి ఇలా అన్నారు:

"ఈ 15సంవత్సరాలలో కాంగ్రెసు ప్రభుత్వం ఏమీ చేయకుండా వుండలేదు. కొన్ని పనులు చేసింది. కొన్ని పరిశ్రమలు ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించారు. దేశ ఆదాయం కొంతపెరిగింది. అవసరాలకు అవకాశాలకు

యువజన సంక్షేమ పథకాలు: 3వ ప్రణాళికలో 100 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి

కేపల్లె, మార్చి 20

కృష్ణా యువజన సంక్షేమ పథకాలకు నూట కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ గుంటూరుజిల్లా కేపల్లెబ్లాక్ యువజన మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ మార్చి 16, 17, 18, 19 తేదీలలో నల్లూరుపాలెం గ్రామంలో జరిగింది. మహాసభ సందర్భంలో వాటిక, ఏకపాత్రాభినయం, పాటలు, చెడుగుడు పోటీలు నిర్వహింపబడ్డాయి. ఆటల పోటీలలో 72 మంది ఆడుగాండ్రు, వైజ్ఞానిక పోటీలలో 70 మంది కళాకాయలు పాల్గొన్నారు.

వైజ్ఞానిక పోటీలకు శ్రీ జి మిత్రాగారు ప్రారంభోత్సవం చేశారు. 19 వ తేదీ మధ్యాహ్నం శ్రీ సముద్రాల లాజరస్‌గారి అధ్యక్షతను ప్రతినిధుల సమావేశం జరిగింది. 7 గ్రామాలనుండి 80 మంది హాజరైనారు. ఆంధ్ర ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణగార్లు ప్రారంభోపన్యాసం చేశారు. తదుపరి శ్రీకొల్లి లక్ష్మణరావుగారు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు.

నివేదికపై 12 మంది చర్చల్లో పాల్గొన్నారు. తదుపరి జిల్లా యువజనసంఘ కార్యదర్శి శ్రీ చిగురుపాటి వీరయ్య, శ్రీ జ. మిత్రా, శ్రీ కారటాల సత్యనారాయణగార్లు సందేశాలు ఇచ్చారు.

ఈ క్రిందివారిలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేయబడింది

శ్రీయుతులు సముద్రాల లాజరస్ (అధ్యక్షుడు), కొల్లి లక్ష్మణరావు (కార్యదర్శి), గరికపాటి విశ్వనాథం, పరుచూరి రామకృష్ణయ్య, కొల్లి జగన్మోహనరావు, గడ్డిపాటి రాఘవయ్య, యలవర్తి రామమోహనరావు, మందర రామారావు, షేక్ కాశీం,గుంటూరుఏరియా గార్లుసభ్యులు మరో ముగ్గురిని కోఆప్ట్ చేసుకోవానికి కార్యవర్గానికి అధికారం ఇచ్చారు.

ప్రతి గ్రామంలో రాత్రిపాఠశాలలు ఏర్పాటుచేయాలని, సాంకవిద్యాలు ఏర్పాటుచేసి పోటీలతోపాటు గ్రామపునర్నిర్మాణంలో భాగస్వామిత్వం నిర్వహించాలనీ, ఈల, మత వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించారు. కేపల్లెలో కాళేజీని కంటూనే స్థాపించాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని, ఓపెక్ ఎమిర్ థియేటర్ స్థాపించాలని కేపల్లె మునిసిపాలిటీని కారిని కోరుతూ తీర్మానించారు.

కేపల్లెబ్లాకులో ముఖ్యమైనగ్రామాలను కేపల్లెకు కలుపుతూ రవాణా, రహదారి సౌకర్యాలు కలుగచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

19 వ తేదీ రాత్రి బహిరంగసభ జరిగింది. శ్రీ సముద్రాల లాజరస్ గారు అధ్యక్షత వహించారు. కరణం శ్రీ, జంధ్యాల పాపయ్యశాస్త్రి, శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ, శ్రీ చిగురుపాటి గురవయ్యగార్లు మాట్లాడారు.

ఘటనల వైజ్ఞానిక పోటీలలో గెలిచిన వారికి శ్రీ పాపయ్యశాస్త్రిగారు బహుమతులు పంచిపెట్టారు.

ఉత్తరుపాటిక: రవి ఆర్ట్థియేటర్సు (చెరుకుపల్లి) వారి కొంకన్న కాపురం, ద్వితీయ నాటిక : నవోదయ నాట్యమండలి (వల్లూరు ఫాక్టరీ) వారి "బంగారు సంకెళ్లు", ఉత్తరు నటుడు. "కొంకన్న కాపురం"లో"వెంకటేశ్వర్లు" పాత్రధారి శ్రీ కె. హనుమంతరావు, ప్రత్యేకబహుమతులు : ఇంటి దీపంలో సోమసుందరంగా నటించిన శ్రీ ఎస్. సుబ్బరావు, ఏకపాత్రాభినయంలో రామబ్రహ్మంగా నటించిన శ్రీ సుబ్బాని నాగేంద్రం, ఇల్లు అమ్మకంలో రామారావుగానటించిన శ్రీ కె చెన్నకేశవరావు, మనోరమ కాపంలో విభూనిగా మాస్టర్ తుమ్మల సుభాషు చంద్రబోస్, పెత్తందారులో సీతయ్యగా శ్రీ పులిబర్తి భూషణం, ఏకపాత్రాభినయంలో ఉత్తమనటుడుగా చాణక్య పాత్రధారి శ్రీ భైరవరపు నరసింహారావు, ద్వితీయ నటుడుగా మాయల ఫకీర్ పాత్రధారి శ్రీ కొల్లిపర సత్యనారాయణగార్లు.

చెరుకుపల్లిలో ప్రథమ బహుమతి: ఆంధ్రరత్న టీము (కేపల్లె); శ్రీమాధవ గడ్డవెంకట్రామయ్యగారి(బేతపూడి)కి చెడుగుడులో సెలిచినవారికి షీల్డు బహూకరింపబడినది ఈ షీల్డుబహుమానం 8 సంవత్సరాలు గెలిచినవారికి శాశ్వతంగా ఇవ్వబడుతుంది.

చెరుకుపల్లిలో రెండవ బహుమతి: చౌదరి టీము (నల్లూరుపాలెం). ఉత్తమ ఆటగాడు: శ్రీ వేంకాచార్యనారాయణ. వీరికి నల్లూరుపాలెం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ సజ్జా వెంకట్రామయ్యగారు ప్రత్యేక కప్పును బహూకరించారు. కార్యదర్శి శ్రీ కొల్లి లక్ష్మణరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

సభానంతరం నల్లూరుపాలెం వ్యవసాయకూలీ నాట్య మండలి వారిచే "దోపిడి" నాటకం ప్రదర్శించబడింది.

కృష్ణా మైనింగ్ కంపెనీలో కనీస వేతనాలపట్టు అలక్ష్యం

గూడూరు, మార్చి 16

కృష్ణా మైనింగ్ కంపెనీవారి గోగినేని పురం ఫ్యాక్టరీలో సుమారు 1200 మంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ ఫ్యాక్టరీకి 1 మైలు మొదలు 4 మైళ్ళుగల చుట్టుప్రక్కల ప్రాంతములనుంచి, వాగుల్లు వంకలు దాటి కార్మికులు నడచివస్తున్నారు. ఇందులో 1008 90 మంది స్త్రీ కార్మికులు వీరు మైనింగ్‌లో పనిచేస్తేనే ఫ్యాక్టరీలలో పని దొరుకుతుంది. లేని ఎడలవారికి పనిలేదు. మేనేజిమెంటు నిర్ణయించిన తూకము ప్రకారం మైకా బిళ్ళలు, గ్రేడింగు, పార్టింగుచేసి ఒప్పచెప్పాలి. ఏ మాత్రం తూకం తక్కిన మరునాడు వారిని పనిలో భేర్చుకోరు. తీనితో ప్రాణాళ్లు బిగబట్టుకొని యంత్రములవలె సాయంకాలము వరకు పనిచేసి బయటపడుతున్నారు

1952 సం॥ ఆహారవస్తువుల ధరలకూ 1953 ధరలకూ 2 రెట్లు మొదలుకి రెట్లు వరకు పెరిగిన ఈ దశలో ఆహారవస్తువుల ధరలకు ఆనుగుణంగా కార్మికుల జీతాలు పెంచకుండా కార్మికులకళ్ళనీళ్ళకు తుడిచినట్లు రు. 1-12 నుంచి రూ. 1-75 లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పెంచింది. కాగా ప్రభుత్వమునిర్ణయించినప్రకారం ఈ ఫ్యాక్టరీలో పనిచేయువారికి జీతము ఇచ్చుటలేదు. 1952సం॥ కనీస వేతనాల చట్టము ప్రకారమే గోగినేని పురం ఫ్యాక్టరీలలో యిప్పటికీ జీతాలు యిస్తున్నారు.

ఆంధ్రప్రభుత్వం నిర్ణయించిన కనీస కూలి రు. 1-75 ప్రకారము కార్మికులకు యివ్వవలసిన బకాయి వేతనాలు చెల్లిస్తూ, మార్చి మాసమునుంచి క్రొత్త రేట్లను అమలు జరిపించాలని ఆంధ్ర ప్రదేశ్ మైకావర్కర్స్ యూనియన్ కోరుతున్నది. (వి. వి.)

కమ్యూనిస్టు వలంటీర్లకు శిక్షణ

నరసరావుపేట, మార్చి 20

గుంటూరుజిల్లా నరసరావుపేట తాలూకా గణపవరంలో కమ్యూనిస్టు వలంటీర్ల శిక్షణశిబిరం యీనెల 20 వ తేదీన ప్రారంభించబడింది. 60 మంది హాజరయ్యారు.

శ్రీ కొమ్మినేని నాగభూషణంగారు వలంటీర్లకు శిక్షణ యిస్తున్నారు.

ప్రాంతీయ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ కొండ్రగుంట వెంకటేశ్వర్లుగారు శిబిరాన్ని ప్రారంభిస్తూ ఏప్రిల్ 14 న తుమ్మలపాలెం వద్ద అమరనగర్‌లో జరుగనున్న మృతవీరుల 10వ వార్షికోత్సవానికి,విజయవాడలో జరుగనున్న అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ మహాసభకు హాజరై తమ విధులను నిర్వహించవలసి వుంటుందని చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఈనెల 21 వ తేదీ గణపరంలో బహిరంగసభ జరిగింది. 1000 మంది ప్రజలు హాజరైనారు శ్రీ చల్లగుండ్ల వెంకయ్యగారు అధ్యక్షత వహించారు. సభకుముందు 100 మంది కమ్యూనిస్టు వలంటీర్లు గ్రామంలో పూరేగింపు చేశారు. సభలో రైతు నాయకులు శ్రీయుతులు జాగర్లమూడిలక్ష్మీనారాయణ,నాదెండ్ల పంచాయితీ సమితి సభ్యులు కరణం రంగారావు, చిలకలూరిపేట పురుగాకార్మిక నాయకులు అంబటి ఆంజనేయులుగార్లు రైతుల, వ్యవసాయకూలీల, కార్మికుల సమస్యలపై ఉపన్యసించారు.

సభానంతరం చిలకలూరిపేట వైజ్ఞానిక దళాలు వెంకన్నకాపురం, అంతర్వాణి అను నాటికలను ప్రదర్శించాయి.

పెరిగిపోతున్న ఆహార ధాన్యాల ధరలను అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యంపైన చర్చించాలన్న వాయిదా తీర్మానాన్ని మద్రాసు శాసనసభ డిప్యూటీ స్పీకరు త్రోసిపుచ్చారు.

హ్యూమ్ పైపులు

ప్రతి పనికి లభించును



(i) సైక్లోన్ రోప్లు, కల్వర్టులకు, మురుగునీటి కాల్వలకు, నీరు పాడుదలకు, నీటి సప్లయి కాల్వలకు హ్యూమ్ పైపులు ఆదర్శమైనవి

(ii) హ్యూమ్ పైపులలో హ్యూమియోజీనియస్ పైపులు శ్రేష్ఠమైనవి. ఇవి క్షరణంచేత పెళుసు చేయబడిన ఉక్కు చట్రములు, తక్కువసిమెంటుతో కలిపిన కాంక్రీటు మిశ్రమము వాడుటవల్ల. బలము, మన్నిక యిచ్చును

(iii) అధిక వొత్తిడితో తయారైన కాంక్రీటు పైపులు సరసమైనవి. ఒత్తిడిని తాకిడి తట్టుకొని నిలువగలవు

(iv) ఉక్కు పైపులు. 480 అడుగులు అంతకు పై ఎత్తులు నీరుతోడు ఆవశ్యకమగు వాటర్ వర్క్సుకు చాలా ఉపయోగకరమైనవి.

ఇండియా, సిలోన్ నందంతటా ఫ్యాక్టరీలు గలవు

ఇండియన్ హ్యూమ్ పైపు కంపెనీ లిమిటెడ్.

హెడ్ ఆఫీస్ కన్‌స్ట్రక్షన్‌హౌస్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి.1

బ్రాంచి ఆఫీస్. రామవరప్పాడు (పోస్టు) విజయవాడ, కృష్ణాజిల్లా.

ఘంటసాల వెంకటేశ్వరరావు గారి విద్యుచ్ఛక్తి పూజాజుల స్థాలగింపు

బుక్కపట్నం, మార్చి 21

అనంతపురంజిల్లా బుక్కపట్నంలో ఉగాది పండుగరోజు రాత్రివేళ విద్యుచ్ఛక్తిశాఖవారు ఉద్దేశపూర్వకంగా ఫ్యూజులను లోలగించి పట్టణాన్ని చ

మద్రాసు కమ్యూనిస్టు ఖైదీలవిడుదలసమస్య

శాసనసభలో ప్రశ్నలకు మంత్రి జవాబు

మద్రాసు, మార్చి 23

ఇప్పుడు మద్రాసు రాష్ట్రంలో లంకిత్తులను అసుభవిస్తున్న కమ్యూనిస్టు ఖైదీలను రాజకీయ ఖైదీలుగా తాము పరిగణించడంలేదనీ, రాజకీయస్వభావం గల నేరాలను వారుచేశారన్న అభిప్రాయాన్ని తాము ఆమోదించలేమని నేడు మద్రాసు శాసనసభలో హోంమంత్రి శ్రీ భక్తవత్సలం తెలియజేశారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పదముగ్గురు కమ్యూనిస్టు కార్యకర్తలు శిక్షలను అనుభవిస్తున్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యస్. కె. పలనిస్వామి ఇలా ప్రశ్నించారు:

స్వాతంత్ర్యోద్యమ సందర్భంలో భూనీలకు, దోపిడీలకు కొంతమంది శాంత్రిగసువాడులకు శిక్షలు విధించబడినాయి. ఆతరువాత వారినిశిక్షలు ముగియకముందే విడుదలచేశారు. ఆ ప్రాతిపదిక పైనే కమ్యూనిస్టు ఖైదీలను శిక్షలు ముగియకముందే విడుదల చేస్తారా?

మంత్రి: మీరు ప్రస్తావించిన ఈ ప్రత్యేక సమస్యను ప్రభుత్వం పరిశీలించింది. కాని ప్రస్తుతానికి దానిపై ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోవలేదు.

శ్రీ వినాయకం (కాంగ్రెసు): రాజకీయాల నేరిట దోపిడీలు, భూనీలూ, గృహదహనాలను జరిపిన ఖైదీలను విడుదల చేస్తారా?

మంత్రి: మీరు ప్రస్తావించిన ప్రశ్నకూ దీనికీ సంబంధంలేదు. ప్రస్తుతం ఖైదీలను విడుదల చేయడంలేదు.

శ్రీ వి. కో దండరామన్ (కమ్యూ): ఇప్పుడు జైలులోవున్న కమ్యూనిస్టు ఖైదీలకంటె ఈ ప్రభుత్వ నేరాలు చేసినందున శిక్షించబడినవారు విడుదల చేయబడ్డారు. రానున్న ఎన్నికల దృష్ట్యాకూడా కమ్యూనిస్టు ఖైదీలను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటుందా?

మంత్రి: ఈ ఖైదీల విడుదలకూ రాబోయే ఎన్నికలకూ సంబంధంలేదు. కోర్టులు యిచ్చిన తీర్పులలో ప్రభుత్వం సాధారణంగా జోక్యంకల్పించుకోదు.

ఒక సభ్యుడు: రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని ప్రజాభిప్రాయం బలంగా వున్నదనీ, వారి విడుదల కోసం కమ్యూనిస్టుపార్టీ ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసునా?

మంత్రి: ఘోరమైన నేరాలకు శిక్షలు విధించబడిన తమ పార్టీ సభ్యుల విడుదలను కమ్యూనిస్టు పార్టీ కోరుతోంది. అయితే కమ్యూనిస్టుపార్టీ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించడంలేదన్న విషయాన్ని మేము అంగీకరించబోము.

వ్యవసాయ సహకార క్షేత్రాలు

ఏడింటిని ఏర్పరుస్తున్నట్లు మంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 22

ఆంధ్రప్రదేశ్‌లో 1960-61 లో ఏడు సహకార వ్యవసాయ క్షేత్రాలను ఏర్పరచాలనిప్రభుత్వంనిర్ణయించిందనీ, వాటి వ్యవస్థాపన జరుగుతూన్నదనీ సహకారశాఖ మంత్రి శ్రీ చంద్రమౌళి నిన్న శ్రీ యస్. వి. కె. ప్రసాద్ (కాంగ్రెసు) ప్రశ్నకు సమాధానంచెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో 27 సహకార వ్యవసాయక్షేత్రాలున్నవన్నారు.

హరిజనులకు ఉద్యోగాల కేటాయింపు

ప్రభుత్వోద్యోగాలలో హరిజనులకు, గిరిజనులకు కేటాయించిన ఉద్యోగాల శాతం వారి జనాభా నిష్పత్తినిబట్టి పెంచాలనీ, ప్రస్తుతం హరిజనులకు, కొండజాతులవారికిఉద్యోగాలలో 17 శాతం, వెనుకబడిన కులాలవారికి 88 శాతం కేటాయించబడుతున్న వసీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య హరిజనసభ్యుడు శ్రీ యం. రాజారాం ప్రశ్నకు సమాధానమిచ్చారు.

మధిర తాలూకాలోని కట్టలచెర్వు హైస్కూల్, పాతచెర్వు ప్రాథమిక హైస్కూల్, వల్లభనేనిపాలెం తాలూకా లోని చిన్నగొల్లపాలెం ప్రాథమిక హైస్కూల్ అనేవి మైనర్ ప్రాజెక్టులను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేపట్టవున్నప్పటికీ, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అనుకూలమైన స్థలాలు లేకపోవడంవల్లనూ చీఫ్ ఇంజనీయరు తిరిగిపంపివేసిన ఇతర ఇబ్బందులవల్లనూ, తరువాత ఆ పంచవర్షప్రణాళికలోనైనా చేపట్టడానికి వీలుకాదనీ, ఈ ప్రాజెక్టులను ఆ పథకంలో చేర్చడానికి అవకాశంలేదనీ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ బాగిరెడ్డి ప్రశ్నకు సమాధానమిచ్చారు. అయితే

విజయవాడ ఆర్. టి. సి. బస్సు డిపోవద్ద ప్రయాణీకులకు షెడ్, పేయించామనీ, ఆర్. టి. సి. బస్సు రూట్లలో ముఖ్యమైన కేంద్రాలలో బస్సుస్టేషన్లు నిర్మించాలనికూడా ప్రభుత్వం నిర్ణయించినదనీ విద్యాశాఖమంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు శ్రీ కెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిచ్చారు.

మంత్రులకు హెచ్చు జీతాలు

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి సమర్థన

భోపాల్, మార్చి 28

మంత్రులు మూడువందల రూపాయల జీతాన్ని మాత్రమే తీసుకోవాలన్న పి. యస్. పి. నాయకుడు శ్రీ వి. వి. తామస్కర్ సూచనను నేడు మధ్యప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి డాక్టర్ కైలాస్ తిరస్కరించారు.

తన శాఖకు సంబంధించిన పద్దుపై జరిగిన చర్చకు జవాబుచెపుతూ ముఖ్యమంత్రి యిలా అన్నారు:

మంత్రులకు సరైన జీతాలను చెల్లించకపోతే వారు తమ కుటుంబాలను ఎలా నిర్వహించుకోగలుగుతారు? నెలకు మూడు వందలను మాత్రమే తీసుకొనమని కోరే సభ్యులం ఇక్కడుండి మంత్రులం ధనికవర్గాలనుండే రావాలనికోరుతున్నారా? శాసనసభ్యులకు జీతాలతో పాటు సమావేశాలవున్న రోజుల్లో దినభత్యం చెల్లించబడుతున్నది. ఇదిగాక వారు తమ కృత్తులను నిర్వహించుకోవడానికి వీలుంది. మంత్రులకు జీతాలను మాత్రమే చెల్లించుతారు. వారు తమ కింతకుముందున్న కృత్తులను నిర్వహించే రాదని ఆంక్షవుంది. తమ కుటుంబాన్ని తగినట్లుగా పోషించుకోవడానికి తగ్గ జీతం లేకపోతే మంత్రిగా వుండటానికి ఎవరు అంగీకరిస్తారు?

రష్యాలో మలేరియా వ్యాధి పూర్తినిర్మూలన

మాస్కో, మార్చి 22

సోవియట్ యూనియన్‌లో మలేరియా వ్యాధి పూర్తిగా నిర్మూలింపబడిందని, 1960 లో 850 మందికి మాత్రమే ఈవ్యాధి సోకిందనీ, డాక్టర్ వెర్జిజేవ్ ప్రకటించారు. సాలుగు రిపబ్లిక్‌లలో అసలు ఒక్కకేసుకూడా రిజిస్టర్ కాలేదని తెలిపారు. రష్యాలో 1940 లో 80 లక్షలకు పైగా ఈ వ్యాధితో బాధపడుతుండే వారని ఆయన అన్నారు.

నడకలో కండరాలపనిని తెలియజేసే సాధనం

మాస్కో, మార్చి 20

మనిషి నడుస్తున్నప్పుడు కండరాలు ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకునేందుకు ఒక ఉత్ప్రేరియన్ వైద్యశాస్త్రి సంస్థ ఒక పరికరాన్ని నిర్మించింది. కండరాలు ఏవిధంగా పనిచేస్తున్నవీ నమోదుచేసి యీ పరికరం గాయములవల్ల, వ్యాధులవల్ల ఏర్పడిన అశక్తత ఏ ప్రమాణంలో వున్నదో డాక్టరు నిర్ణయించడానికి తోడ్పడుతుంది. ప్రతి సూక్ష్మమైన ఐయోకరెంట్స్‌ను కూడా అది రికార్డు చేయగలదు.

ఈ పరికరం ఏడు కిలోగ్రాములు మాత్రమే బరువుంటుంది. దీనిని ఒక చిన్న పెట్టెలాంటిపెట్టె, దానికి తీగలుకట్టిన వాటి కొసలతో వుండే ఎలక్ట్రోడులను, పరీక్షించవలసిన కండలకు తగిలించాలి. ఈ పెట్టెను పట్టుకొని రోగి నడుస్తాడు.

ఈ కొత్త పరికరం సాయంతో యీ వైద్యపంస్థ, గమనశక్తిలో వివిధరకాల లోపాలతో బాధపడుతున్న 50 మంది రోగులను పరీక్షించింది, తత్ఫలితంగా వారికి సరియైన చికిత్స ఇవ్వడం సాధ్యమైంది. వైద్యం, వ్యాయామం, క్రీడలు, కార్మిక పాఠశుద్ధ్యం-వీటిలో వైజ్ఞానిక పరిశీలనకు కూడా యీ పరికరాన్ని ఉపయోగించవచ్చును.

"వివిధ భారతి" కార్యక్రమాలు

నానాటికి ప్రజామన్ననపొందుతున్నాయని డాక్టర్ కేస్కర్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 23

ఆలిండియా రేడియో వారు ప్రారంభించిన "వివిధ భారతి" కార్యక్రమాలు రోజురోజుకూ శ్రోతల మన్ననలను పొందుతున్నాయనీ, వాటిని గురించి నెలకు దాదాపు 40 వేల జాబులు తమకువస్తూ వుండటమే దీనికి తార్కాణమని నేడు కేంద్ర సమాచార శాఖ మంత్రి డాక్టర్ కేస్కర్ లోక్‌సభలో తెలియజేశారు.

తన మంత్రిత్వశాఖ పద్దుపై జరిగిన చర్చకు సమాధానం చెపుతూ ఈ విషయాన్ని ఆయన తెలిపారు.

1947 లో మన దేశంలో ఆరు రేడియో కేంద్రాలే వుండేవనీ, అవి యిప్పుడు 28 కి పెరిగాయనీ ఆయన చెప్పారు. ప్రతిరోజూ 17 భాషల్లో వార్తలను, కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నామన్నారు.

విశాఖ ఎరువుల ఫ్యాక్టరీ వ్యవహారం

శాసనసభలో ముఖ్యమంత్రి సమాధానం

హైద్రాబాద్, మార్చి 24

విశాఖపట్నంలో నెలకొల్పనున్న రసాయనికపు పెరుగువుల ఫ్యాక్టరీని తప్పనిసరిగా ప్రభుత్వ రంగంలోనే స్థాపించాలని ఉద్దేశించి యుండవలసిందనీ, కాని ఏ కారణంచేతనైనా దానిని ప్రైవేటు రంగంలోనే నెలకొల్పదలచితే ఏదో ఆమెరికా కంపెనీకి గాక ఆంధ్రదేశంలోని ఒక పారిశ్రామికవేత్తకే అప్పజెప్పవలసిందనీ నేడు శాసనసభలో శ్రీ వి విశ్వేశ్వరరావు (కమ్యూ ప.) చెప్పారు.

ఈ సమస్యపై ప్రభుత్వ దృష్టికి తెచ్చే తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ విశ్వేశ్వరరావు ప్రసంగించారు.

ఈ తీర్మానానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సమాధానమిస్తూ ఒక విదేశీ కంపెనికి లైసెన్సు యిచ్చిన మాట నిజమేనని, కాని అలా జరగడానికి కారణం పరిస్థితులు తమ అందుబాటులో లేకపోవడమేనని అన్నారు.

ఈ లైసెన్సులు ఇచ్చే అధికారం కేంద్ర ప్రభుత్వానిదనీ, రాష్ట్ర ప్రభుత్వానికి వున్నదంతా సిఫారసుచేసే హక్కు మాత్రమేనని చెప్పారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు:

"ఈ రసాయనికపు పెరుగుల ఫ్యాక్టరీకోసం దరఖాస్తులు పంపమన్నాం. లైసెన్సుకోసం దరఖాస్తు పెట్టుకోడానికి 1960 ఆగస్టు 30 వ తేదీ ఆఖరు తేదీఅని తెలిపాం.

"ఇందుకు ఐదు దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఆంధ్ర పారిశ్రామికవేత్త ఎవరూలేరు.

"అయితే ఆతర్వాత చాలాకాలానికి అంటే 1960 అక్టోబరు 14 వ తేదీన ఆంధ్రమగ్నీషియం లిమిటెడ్ పేరిట శ్రీ హరిశ్చంద్రప్రసాద్ యీ ఫ్యాక్టరీకి లైసెన్సు కావాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించాడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే ఆ దరఖాస్తును సిఫారసు చేస్తూ కేంద్రానికి పంపింది. కాని అప్పటికే దరఖాస్తుగడువు గడిచి చాలాకాలమయిందనందున కేంద్రం దానిని ఆమోదించలేదు.

"ఇక కొత్తగూడెంలో సెలకొల్పదలచిన ఎరువుల ఫ్యాక్టరీ విషయంలో దానిని ప్రభుత్వ రంగంలో సెలకొల్పాలనే ఆలోచన లేదు. కాని ఎవరైనా ఒక ఆంధ్ర పారిశ్రామిక వేత్త దానికోరకు ముందుకువస్తే ప్రభుత్వం యీ ఫ్యాక్టరీ కోసం కేటాయించిన ధనాన్ని మరొక పరిశ్రమను స్థాపించడానికి వినియోగించగలదు.

మట్టిని త్రవ్వే యంత్రాల తయారీ

ఒక అమెరికా కంపెనీతో తాతా కంపెనీ ఒప్పందం

జంషెడ్‌పూర్, మార్చి 24

మట్టిత్రవ్వే యంత్రాలను తయారుచేసేందుకు తాతా కంపెనీ (తాతా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ లిమిటెడ్) అమెరికాలోని హార్నీషెఫెగర్ కార్పొరేషన్‌తో ఒక ఒడంబడిక చేసుకొన్నది.

దీనివలన 2.5 ఘనగజాల కృత్తిగల మట్టినిత్రవ్వే ఎక్సకేవేటర్లను తయారుచేయడానికి తాతా కంపెనీకి వీలవుతుంది. ఇలాంటి మట్టిని త్రవ్వే యంత్రాలను తయారుచేయడం భారతదేశంలో యిదే మొదటిసారి.

మట్టిని త్రవ్వడానికేగాక, మట్టిని లారీల్లోకి ఎక్కించడానికి, కాలువలను, చిన్నచిన్న సదస్సులను, బావులను త్రవ్వడానికికూడా ఈపరికరాలు ఉపయోగపడతాయి.

హైద్రాబాద్‌లో బొత్సాహికుల నాట్య సంగీత పోటీలు

హైద్రాబాద్, మార్చి 28

హైద్రాబాదు నగరంలోని బొత్సా హిందులకు వై. ఎం. సి. ఏ. ఆధ్వర్యాన శాస్త్రీయ కర్నాటక, హిందూస్తానీ సంగీతం, భరతనాట్యం, కథక్ నృత్యాలలో పోటీలు జరుగనున్నాయి. ఇవి నారాయణగూడలోని వై ఎం. సి ఏ ఆడిటోరియంలో ఏప్రిల్ చివరివారంలో జరుగుతాయని ఇందుకోసం ఏర్పాటైన నిర్వహణ సంఘ కార్యదర్శి శ్రీ వి. నరసింహారావు వ్రాస్తున్నారు.

వివరములకు హైద్రాబాద్ వై.ఎం.సి.ఏ. కు వ్రాయవలెను.

దేశానికిగొలుసుకట్టు పత్రికలు ప్రమాదకరం

లోక్‌సభలో మంత్రి కేస్కర్ ప్రకటన: కమ్యూనిస్టు పత్రికలకు అడ్వర్టైజ్‌మెంట్లు యివ్వాలని శ్రీ ఇలియాస్ డిమాండ్

న్యూఢిల్లీ మార్చి 28

దేశంలో గొలుసుకట్టు పత్రికలు, సుత్తవార్తా పత్రికా గ్రూపులు నిస్సందేహంగా పెరుగుతున్నాయనీ, ఈ పరిస్థితిని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తూనేవుందనీ కేంద్ర సమాచార మంత్రి శ్రీ కేస్కర్ నేడు లోక్‌సభలో తన శాఖ పద్దుపై చర్చకు జవాబిస్తూ చెప్పారు. ఈ విషయమై మనమంతా అతి జాగరూకతతో మెలగాలి. అప్రమత్తులై వుండాలని అన్నారు. భారతీయ పత్రికల పరిస్థితిని విచారించేందుకు బ్రిటన్‌లోలాగా రాయల్ కమిషన్ పద్ధతిలో ఒక కమిషన్‌ను నియమించాలన్న ఒక సభ్యుని సూచనను మంత్రి నిరాకరించారు. ఢిల్లీ పాలన విమానాశ్రయంవద్ద శ్రీ మీనన్‌కు రక్షణశాఖ ఉపమంత్రులు శ్రీయుతులు రఘురామయ్య, సర్దార్ నాగ్‌జీర్‌సింగ్, విదేశాంగశాఖ కార్యదర్శి, రక్షణశాఖ కార్యదర్శి, నౌకాదళాధిపతి శ్రీ కటారి, తదితర ఉన్నతాధికారులూ, దౌత్యోద్యోగులూ వీడ్కోలు చెప్పారు.

విభిన్న రాజకీయపార్టీల అభిప్రాయాలను ప్రసారంచేయడంలో ఆలిండియా రేడియో పాటిస్తున్న వైఖరిని అనుసరిస్తోందని సభ్యులుచేసిన విమర్శనపైనది కాదని మంత్రి అన్నారు.

ఆయా పార్టీల అభిప్రాయాల వార్తా విలువనుబట్టి వాటిపట్ల వ్యవహరించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్ విధానాన్ని ఆయన వివరిస్తూ భాషా పత్రికలకు ఎక్కువ అడ్వర్టైజ్‌మెంట్లు యివ్వడం, చిన్న పత్రికలను ప్రోత్సహించడం తమ విధానమన్నారు. అసభ్యకరమైన సినిమాలను, తదితర పోస్టర్లు ప్రదర్శనను అరికట్టడానికై ప్రభుత్వం ఒక బిల్లును తయారుచేస్తోందన్నారు.

అంతకుముందు పద్దుపై చర్చ సందర్భంలో కొంతమంది సభ్యులు, జాతీయ సమైక్యతా రక్షణకు శక్తివంతమైన సమాచార, ప్రసారశాఖ ప్రసారసాధనాలను వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాలల్లో ఉపయోగార్థం జాతీయ వీరుల జీవితచరిత్రలుగల పుస్తకాన్ని ప్రచురించాలన్నారు

కమ్యూనిస్టుపార్టీకి చెందిన పత్రికలకు పెద్దసర్కులేషన్ వుందనీ, అందువల్ల ఆ పత్రికలకు అడ్వర్టైజ్‌మెంట్లు యివ్వడం భార్యకునీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇలియాస్ కోరగా, కమ్యూనిస్టు పత్రికలకు ఎక్కువ సర్కులేషన్ వున్నదన్న మాటను తాను నమ్మనని మంత్రి వాదించారు.

ప్రధాని నెహ్రూకు కెన్నెడి ఆహ్వానం

న్యూఢిల్లీ, మార్చి 28

అమెరికా సందర్శించవలసిందిగా అధ్యక్షులు కెన్నెడి ప్రధాని నెహ్రూను ఆహ్వానించారు. అయితే ఆ రెండు సమావేశాలకూ ఏకీభావం కుదిరేటట్లు ఏమీలేవు. కెన్నెడి ఆహ్వానాన్ని ప్రధాని నెహ్రూకు నేటి ఉదయం కెన్నెడీదూత హారిమన్ అందజేశారు.

1961-62లో విద్యుత్ సప్లయి 150 గ్రామాలకేనని శ్రీ అల్లూరి

హైదరాబాదు, మార్చి 28

1960-61 సంవత్సరంలో 400 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలని తలపెడితే 1961-62 లో 150 గ్రామాలకు మాత్రమే సప్లయి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టినట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పబ్లిక్‌పర్సన్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రధాన హైడ్రోథర్మల్ విద్యుచ్ఛక్తి సరఫరా కేంద్రాలన్నింటినీ కలిపే కేంద్రీకృత సరఫరా సంస్థను మూడో ప్రణాళికాంతానికి ఏర్పాటు చేయనున్నట్లుకూడా మంత్రి తెలియజేశారు.

1961-62 ఆర్థిక సంవత్సరానికి 16 కోట్ల, అరవైలక్షల రూపాయల విద్యుచ్ఛక్తి పథకాన్ని సభలో ప్రవేశపెడుతూ సాగునీటిమంత్రి శ్రీ సత్యనారాయణరాజు తెలియజేశారు.

1960-61 సంవత్సరాంతానికి గాను 400 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయవలసి వుండగా 1960 డిసెంబరు నెలాఖరుకు 180 గ్రామాలకుమాత్రమే సప్లయిఅయిందని మంత్రి చెల్లడించారు. ఈ ఏడాది 270 గ్రామాలకు మూడు మాసాల్లో విద్యుచ్ఛక్తి అందగలదని మంత్రి సమర్థించుకొన్నారు.

ఇంకా అందించవలసిన 270 గ్రామాలలో కలుపుకొంటే 1960 డిసెంబరు నెలాఖరుకు ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం విద్యుచ్ఛక్తిలభించిన గ్రామాలు 2638, అందులో ఆంధ్రప్రాంతంలో 2228, తెలంగాణా ప్రాంతంలో 410.

ఈ పనులన్నీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి బోర్డు నిర్వహిస్తుందని మంత్రి తెలియజేశారు.

ఒక లక్ష, 20 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిఉత్పత్తికి క్లిగలకొత్తగూడెం థర్మల్ స్కీమ్, 60 వేల కిలోవాట్ల క్లిగలకమరోస్కీమ్, రామగుండంథర్మల్ 4 లక్షల 80 వేల కిలోవాట్ల క్లిక్తితో శ్రీశైలం నాగార్జున సాగర్ థర్మల్ స్కీములకు ప్రారంభికకార్యక్రమంతా పూర్తిచేయాలని బడ్జెట్‌లో పొందుపరచామని మంత్రి అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలోని సెట్టిపేట, తెలంగాణాలోని కొంతలపథకాలను మధ్యరకం కేంద్రాలుగా అభివృద్ధిచేయాలని, అందుకుగాను బడ్జెట్‌లో నిధులుకూడా కేటాయించినట్లు మంత్రి తెలియజేశారు.

మూడవ ప్రణాళికాంతానికి రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సంబంధించిన కొన్ని లక్ష్యాలను నిర్ణయించామనీ, అవి ఆంధ్ర లో యీ ఉత్పత్తి క్లక్తిని 1,47,525 కిలోవాట్లకు, తెలంగాణాలో 80,000 కిలోవాట్లకు పెంచాలని ఆశించామన్నారు.

1. విజయవాడ పవర్‌హౌస్‌లో బొగ్గుకుప్పలుతీయుట మొదలగు పనులు.

2. విశాఖపట్నం పవర్‌హౌస్‌లో బొగ్గుకుప్పలు చేయుట మొదలగు పనులు.

రెండవ ప్రణాళికాంతానికి విద్యుత్తుతో నడిచే వ్యవసాయ పంపుసెట్లు ఆంధ్రప్రాంతంలో 1,35,000, తెలంగాణాలో 1500 కావలసివున్నది.

తలసరి విద్యుద్వినియోగం ఆంధ్రలో 20 యూనిట్లు, తెలంగాణాలో 10 యూనిట్లు అవుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని జలవిద్యుత్ వనరులలో 5.5 శాతాన్ని మాత్రమే వినియోగించుకుంటున్నామని తెలిపారు.

మూడవ ప్రణాళికను గురించి చెబుతూ కొత్తగూడెంలో ఒక్కొక్కటి 60 వేల కి. వా. శక్తిగల విద్యుత్కేంద్రాలను స్థాపించనున్నామనీ, రామగుండంలో ప్రస్తుతమున్న కేంద్రానికి 60 వేల కి. వా. శక్తిగల యంత్రాలనుఅమర్చుతామని తెలిపారు.

నేడే చూడండి

తెనాలి శ్రీ వెంకటేశ్వరలో బావమరదళ్లు

25 వ తేదీ - 5 ఆటలు
26 వ తేదీ - 3 ఆటలు

కృతజ్ఞత

నాప్రియ సోదరుడు రాజా వాసిరెడ్డి చంద్రమౌళి ప్రసాద్ (చిట్టిబాబు) ఆకాల మరణమును గురించి సానుభూతి తెలిపిన మిత్రులు, శ్రేయోభిలాషులకు వారి పెద్ద కుమారుడైన వసంతకుమార్ ప్రసాద్. మరియు నాసోదరులతరపున నా హృదయ పూర్వక కృతజ్ఞతాభి వందనములు తెలియ చేయుచున్నాను. ఇట్లు.

రాజా వాసిరెడ్డి సత్యనారాయణ.
ప్రసాదు బహదర్,

సోవియట్ పత్రికలు

★

తగ్గింపు చందా రేట్లు

★

బహుమతులు

★

చందాదారులుగా చేరువారు, చేర్పించువారు

★

త్వరపడండి

★

ముగింపు తేది
31—3—61

ఎవరాలకు:
విశాలాంధ్రప్రచురణాలయం
విజయవాడ-2

గమనిక:
వ్యవధి చాలా తక్కువగ నున్నందున చేర్పించినంత వరకు చందాలను వెంటనే మాస్కో పంపవలసియున్నది కావున మీవద్దనున్న చందాలు మాకు పంపండి

ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు ఆంధ్రప్రదేశ్

తెండరు నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు 8-8-61 తేదీ 10 గంటలకు లోపుగా పేర్కొన్న ఫీజుచేసిన తెండర్లు నూపరింటెండింగ్ ఇంజనీరు, జనరేషన్ సర్కిల్, మహాత్మాగాంధీ పేట, విజయవాడ-2. వారి ఆఫీసులో తీసుకొనబడును.

1. విజయవాడ పవర్‌హౌస్‌లో బొగ్గుకుప్పలుతీయుట మొదలగు పనులు.

2. విశాఖపట్నం పవర్‌హౌస్‌లో బొగ్గుకుప్పలు చేయుట మొదలగు పనులు.

తెండరు కరపత్రంపై పనిచేయు ప్రాయము లేను. ఈ తెండర్లు 30-8-1961 తేదీ 8 గంటలకు పై ఆఫీసులో, ఆ సమయమునకు హాజరైన తెండరుచేసిన వారు కాని, వారికలన లిఖితపూర్వక అధికారములుపొందిన ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

తెండరు షెడ్యూల్లు వరకు అమ్మబడునని తెలియజేయడమైనది (సేల్సుటాక్సుతో సహా) ఏసంవర్ష మొంటు ప్రొజెక్టులోనైనా "P W. Remittances - III Other Remittances - Receipts on account of Superintending Engineer, Generation circle Visakhapatnam2" అను అకౌంటు హెడ్డుకు చెల్లించి గాని, మునియార్డరు ద్వారానైనా పై ఆఫీసులో ఒక ప్రతిపాందవచ్చును.

గవర్న మెంటువారిచే నిషేధింపబడిన ఫారములలో పంపని తెండర్లు అంగీకరింపబడవు.

(సం). ఎ. జి. కాంతయ్య,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
జనరేషన్ సర్కిల్.

సంపాదకవర్గం : మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, పీటుకూరు బలరామమూర్తి. విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వకంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-2.